www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:34, గురువారం, 23.11. 2023



## ఆత్మ బలిదానాల వల్లే తెలంగాణ

- ఆత్మ బలిదానాల వల్లే తెలంగాణ.. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని సీఎం కేసీఆర్
- మూడేండ్లు నిండకుండనే మేడిగడ్డ కూలిపాయె.. టీజేఎస్‌చీఫ్‌ప్రొఫెసర్‌కోదండరాం ఫైర్
- నయవంచక పాలనకు బుద్ధి చెప్పాలి.. కాంగ్రెస్‌పార్టీ 'పాలకుర్తి' ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి

..మిగతా 2 లో



# కేసీఆర్.. ఇందిరమ్మనే విమర్శిస్తావా?

- అసలు నీ స్థాయేంటి?
- ఇందిరాగాంధీ గురించి నీకేం తెలుసు
- పేదల ఆకలితీర్చిన ఘనత ఇందిరాది
- కేసీఆర్, మోడీ ఆలోచనలు ఒక్కటే
- ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం

"తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అసలు ఇందిరా గాంధీని తిట్టే స్థాయి లేదని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం ఇందిరా గాంధీ ఏమీ చేయలేదన్న ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే అని, వారిద్దరికీ పేదల కష్టాలు పట్టవని మాట్లాడారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్నారు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఆలంపూర్ సభలో మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ముగ్గురు తోడు దొంగలేనని విమర్శించారు. దేశంలో ఉన్న మూడు పత్రికలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని అన్నారు. సుమారు 780 కోట్ల ఆస్తులను బీజేపీ ప్రభుత్వం జప్తు చేసిందని అన్నారు. ఈ మూడు పత్రికలు నెహ్రూ సొంత ఆస్తి అని, ఆయన స్థాపించిన ఆ పత్రికలు స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య పాత్ర పోషించాయని ఖర్గే గుర్తు చేశారు.

**ఇందిర ఎక్కడ.. కేసీఆర్ ఎక్కడ?**

"తెలంగాణ ప్రజలు ఇక్కడ కాంగ్రెస్ ను గెలిపించే తీరు భారతదేశం మొత్తం ప్రతిబింబిస్తుంది. దేశంలో హరిత విప్లవం వల్లే ఆహార కొరత తీరింది. హరిత, శ్వేత విప్లవం వచ్చినప్పుడు కేసీఆర్ ఎక్కడున్నారు? ఇందిరాగాంధీని విమర్శిస్తున్నావు ఇందిరాగాంధీ ఎక్కడ.. కేసీఆర్ ఎక్కడ.. ఫామ్ హౌస్‌లో కూర్చొని పరిపాలిస్తున్నావు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ లేకపోతే తెలంగాణ ఎడారిలా ఉండేది. దేశంలో ఆహార ధాన్యాల కొరత తీర్చిన ప్రధాని ఇందిరా గాంధీ మాత్రమే. మోదీతో కలిసి నాటకాలు ఆడడమే కేసీఆర్‌కు తెలుసు. తెలంగాణలో అవినీతి బాగా పెరిగిపోయింది. భూమి,

..మిగతా 2 లో





# రేవంత్ భూ కబ్జాకోరు.

- ఉద్యమకారులను తుపాకీతో బెదిరించాడు
- అడ్డంగా దొరికిపోయిన దొంగ
- కాంగ్రెస్ గెలవంది ఆయన సీఎం ఎలా అవుతాడు?
- ప్రజాఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**

కొడంగల్‌లో రేవంత్ రెడ్డి పెద్ద భూకబ్జాదారు అని.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామంటున్నారని సీఎం కేసీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎలాంటి పనులు చేయలేదని.. రేవంత్ నోరు తెరిస్తే గబ్బు అని ఎద్దేవా చేశారు. నీతి నియమం లేని వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. ఎమ్మెల్యేలను రూ.50 లక్షల డబ్బుల బ్యాగుతో కొంటూ పట్టుబడ్డారని గుర్తు చేశారు. కొడంగల్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో చిత్తు చిత్తుగా ఓడించాలని కోరారు. ఎవరికి వారు నేనే సీఎం అని కాంగ్రెస్ లో దాదాపు 15 మంది తిరుగుతూ ఉంటారని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే కదా.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యేదని అన్నారు. రేవంత్ సీఎం అవుతాడని ఓట్లేస్తే కొడంగల్ పరిస్థితి మళ్లీ మొదటికే వస్తుందని అన్నారు. కొడంగల్‌లో పనులన్నీ చేసి పెట్టే నరేందర్ రెడ్డి కావాలా? ఉత్త మాటలు చెప్పే రేవంత్ రెడ్డి కావాలా? ప్రజలే తేల్చుకోవాలని పిలుపు ఇచ్చారు.

**తాండూర్‌లోనూ సభ**

కర్ణాటకలో ప్రజలు కాంగ్రెస్ ని గెలిపిస్తే ఇప్పుడు అక్కడ కేవలం రోజుకి 5 గంటల వ్యవసాయ కరెంటు మాత్రమే ఇస్తున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అదే పరిస్థితి ఇక్కడి రైతులకు ఎదురవుతుందని అన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణి పోర్టల్ ను ఎత్తేసి మళ్లీ పట్వారీలు, పాత కథనే వస్తదని.. మళ్లీ దళారి రాజ్యమే వస్తుందని హెచ్చరించారు.

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి మద్దతుగా ఆయనకు ఓటు వేయాలని సీఎం కేసీఆర్ కోరారు.

తాండూరు వెనకబడిన ప్రాంతం అని.. కాంగ్రెస్ పాలనలో అస్సలు బాగుపడలేదని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. కనీసం మంచినీళ్లు, సాగునీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉండేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా.. తాండూరు ప్రజలు కాగ్నా నది వద్ద గుంతలు తీసి నీటిని తోడుకొని వడకట్టుకొని నీళ్లు తాగే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ఇప్పుడు మిషన్ భగీరథతో ప్రతి తండాలో, చిన్న ఊరిలో కూడా పరిశుద్ధమైన నీటి సరఫరా జరుగుతోందని చెప్పారు.



## బీసీ సీఎంను చూడాలనే బీజేపీతో కలిశా

- ఆంధ్ర జన్మనిస్తే.. తెలంగాణ పునర్జన్మనిచ్చింది..
- తెలంగాణ ఇచ్చిన బలంతోనే ఏపీ రౌడీలతో పోరాడుతున్నా..
- బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం అవినీతి మయం బాధాకరం
- జనసేన అధినేత పవన్ కల్యాణ్
- ఎర్రబెల్లి ప్రదీప్‌ను గెలిపించాలని పిలుపు

..మిగతా 2 లో

## తల, తోక లేకుండా మాట్లాడుతున్రు..

- డిసెంబర్ 3 వరకు రైతులు వడ్లు అమ్మొద్దు..
- మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలు కరెక్టే..
- అకౌంటబులిటి కోసమే మీటర్ పెట్టాలంది
- బీజేపీ స్టేట్‌చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



..మిగతా 2 లో



## అంబేడ్కర్, కాన్షీరామ్ కలలను సాకారం చేయాలి

- బహుజన సమాజ్‌పార్టీ అధినేత్రి మాయావతి
- యూపీ తరహాలో బీఎస్పీని ఆదరించాలని పిలుపు
- కేసీఆర్‌పాలనలో లక్ష కోట్ల ప్రజాధనం దోపిడీ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అంబేడ్కర్, కాన్షీరామ్ కలలను మనం సాకారం చేయాలని బీఎస్పీ అధినేత్రి మాయావతి పిలుపునిచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఎస్పీ అభ్యర్థులకు మద్దతుగా బుధవారం సూర్యాపేటలో నిర్వహించిన ప్రచారసభలో మాయావతి పాల్గొని ప్రసంగించారు. యూపీ తరహాలో తెలంగాణలోనూ బీఎస్పీని ఆదరించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కొన్ని పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలు ప్రకటించినా వాటిని అమలు చేయట్లేదన్నారు. బీఎస్పీని గెలిపిస్తే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా మాయావతిని బీఎస్పీ నాయకులు గజమాలతో సత్కరించారు.

జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపిలతో తలపడుతూ దేశవ్యాప్తంగా బీఎస్పీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుందని బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి అన్నారు. ఓబీసీ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ నివేదిక అమలు చేయాలని దేశవ్యాప్తంగా ఉద్యమం చేసి, వీపీ సింగ్

..మిగతా 2 లో

# 80 సీట్లకు ఒక్కటి తగ్గినా ఏ శిక్షకైనా రెడీ

- గులాబీ అధినేతకు టీపీసీసీ చీఫ్‌రేవంత్ రెడ్డి సవాల్
- కేసీఆర్‌కు పదవి పోతుందనే భ్రమలో మాట్లాడుతుండు..
- కాంగ్రెస్‌పార్టీ శ్రీరాం సాగర్‌ను చూపి ఓట్లడుగుతుంది..
- కేసీఆర్‌కాళేశ్వరం మేడిగడ్డను చూపి ఓట్లడగగలవా?
- దొరల పాలనను బొంద పెట్టి ఇందిరమ్మ రాజ్యం తెస్తామని దీమా

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 80 సీట్లకు ఒక్క సీటు తగ్గినా ఏ శిక్షకైనా సిద్ధం అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో జరిగిన విజయభేరి జనసభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కేసీఆర్ కు పదవి పోతుందన్న భయంపట్టుకుంది.మతి తప్పి మాట్లాడుతుండో.. మందేసి మాట్లాడుతుండో తెలియదు...కాంగ్రెస్ కు 20 సీట్లు కూడా రావని కేసీఆర్ మాట్లాడుతుండు. నిజామాబాద్ సాక్షిగా కేసీఆర్ కు చెబుతున్నా..80 సీట్ల కంటే ఒక్క సీటు తగ్గకుండా ప్రజలు కాంగ్రెస్ ను గెలిపిస్తారు. 80కి ఒక్క సీటు తగ్గినా ఏ శిక్షకైనా సిద్ధం అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును చూపించి మేం ఓట్లు అడుగుతాం..కాళేశ్వరం మెడిగడ్డను చూపించి కేసీఆర్ ఓట్లు అడగగలవా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ మూతిమీదున్న మీసాలున్న మొనగాడివే అయితే ఈ ఛాలెంజ్‌కు అంగీకరించాలన్నారు. కేసీఆర్ గుర్తుపెట్టుకో.. నీ దొరల రాజ్యాన్ని, దొంగల రాజ్యాన్ని పొలిమేరల వరకు తరిమి బొందపెట్టి బరాబర్ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేస్తామన్నారు రేవంత్ రెడ్డి. ఇందిరమ్మ రాజ్యం అంటే గరీబోళ్ల రాజ్యం. బీఆర్ఎస్ అంటే దొరల రాజ్యం, దొంగల రాజ్యం. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని కేసీఆర్ ఊహాలోకంలో ఉంచారు. ఆయన మాత్రం 150 రూముల బంగ్లా కట్టుకున్నాడని విమర్శించారు. ఔను మాది ఇందిరమ్మ రాజ్యమే.. పేదోళ్లకు ఇళ్లు కట్టించాం. రైతుల రుణమాఫీ చేశాం, గిట్టుబాటు ధర చెల్లించాం,



..మిగతా 2 లో

## ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌పై కేసు నమోదు



- ప్రచారంలో సీఐతో దురుసు ప్రవర్తన
- పలు సెక్షన్ల కింద కేసు నమోదు

**విశాలభారతి,హైదరాబాద్:** చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీపై సంతోష్‌నగర్ పీఎస్‌లో కేసు నమోదు నమోదైంది. సీఐ శివచంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. అక్బరుద్దీన్‌పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మంగళవారం రాత్రి సంతోష్‌నగర్ పీఎస్ పరిధిలోని మొయిన్‌బాగ్‌లో ఎంఐఎం బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సభ బందోబస్తును పర్యవేక్షించడానికి వెళ్లిన సీఐ శివచంద్ర.. రాత్రి 10 గంటలు కావస్తుండటంతో స్టేజ్‌పైకి వెళ్లారు. సభకు సాయంత్రం

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
2
గురువారం, 23.11. 2023
హైదరాబాద్

# కేసీఆర్.. ఇందిరమ్మనే విమర్శిస్తావా?

**మొదటిపేజీ తరువాయి**

ఇసుక, మద్యం కుంభకోణాల్లో సీఎం కేసీఆర్ కుటుంబం కూరుకుపోయింది'' అని ఖర్గే అన్నారు. నిరుపేదలను ఆదుకోవడంలో బీజేపీ, బీఆర్ఎస్ నిర్ల క్షం చేస్తున్నాయని మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. 2017లో ఇచ్చిన బీఆర్ఎస్ హామీలు ఏమయ్యాయ ని ప్రశ్నించారు. తెలంగాణ కోసం అప్పట్లో కాంగ్రెస్ నుంచి ఎంపీగా ఉన్న విజయశాంతి ఢిల్లీలో పార్లమెం ట్ లో తెలంగాణ కోసం స్పీకర్ పోడియంలోకి వెళ్లి 4, 5 గంటలు పోట్లాడిందని గుర్తు చేశారు. ఆ సమయంలో నువ్వు ఎక్కడున్నావని కేసీఆర్ ను ప్రశ్నించారు. కేసీఆర్ తో పాటుగా కొడుకు కేటీఆర్, కవిత, అల్లుడు హరీశ్ రావు అందరూ కలిసి తెలంగాణను దోచుకుం టున్నారని అన్నారు.



# ఖర్గే సభకు పోటెత్తిన జన సునామీ

- నల్లగొండ వీధుల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలు
- పట్టణంలో భారీ ర్యాలీ
- బతుకమ్మ పాటలు, కోలాటాలతో మార్మోగిన నల్లగొండ

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల సభకు జనం పోటెత్తారు.బీఆర్ఎస్ పార్టీని గద్దె దించాలన్న కృత నిశ్చయంతో బహిరంగ సభ వద్దకు కాంగ్రెస్ కార్యకర్తలు కదం తొక్కారు. సభా ప్రాంగణంలో మాత్రమే కాదు. నల్గొండ పురవీధుల న్నీ కిటకిటలాడిపోయాయి. ఎక్కడ చూసినా కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. బతుకమ్మ పాటలు, కోలాట నృత్యాలతో ర్యాలీలు కన్నుల పండువగా సాగాయి. జనహృదయ నేత కోమటిరెడ్డి వెంకన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ కార్యకర్తలు నినదించారు. ముందుగా అనుకున్న షెడ్యూల్ కు రెండు గంటలు ఆలస్యం అయినా ఇనుమడించిన ఉత్సాహంతో పాల్గొన్నారు.ఖర్గేను వెంట తోడ్కొని కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్టేజ్ పైకి రాగానే కార్యకర్తలు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. ఈలలు చప్పట్ల తో ఒక్కసారిగా సభ యావత్తూ దద్దరిల్లిపోయింది. "జయహో వెంకన్నా.. జై కాంగ్రెస్" నినాదాలు మి న్నంటిపోయాయి. అనంతరం ఖర్గే ఉపన్యాసం ఓపికగా విన్నారు. కే సీ ఆర్ ఎలా మోసం చేశాడో ఆయన వివరించారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే అమలు చేయనున్న 6 గ్యారెంటీ ల గురించి వివరంగా చెప్పారు. దశాబ్దం క్రితం.. నీళ్లు, నిధులు, నియామకాల కోసం వందలాది నిరుద్యోగ యువత ప్రాణ త్యాగం చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ కంటే తనకు పదవులు ముఖ్యం కాదంటూ మంత్రి పదవిని తృణప్రాయంగా భావించి ఉద్యమ బాట పట్టారు. ఆమరణ దీక్ష చేశారు. తర్వాత ఉద్యమం మరింత ఉధృత రూపం దాల్చింది. కోదండరాం కన్వీనర్ గా అన్ని పక్షాలు సంఘటితంగా పోరాడాయి. దీంతో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ ప్రకటించారు. అయితే కోమటిరెడ్డి లాంటి నాయకులతో పాటు మొత్తం తెలంగాణ ప్రజానీకం ఈ విజయానికి కారణం కాగా క్రెడిట్ మొత్తం తనదే అన్న ట్లుగా కే సీ ఆర్ ప్రచారం చేసుకొని, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడు. కానీ పదేళ్లుగా అధికా రంలో ఉంటూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చకుండా వంచించాడు. కుటుంబ పాలనతో ప్రజలు విసుగెత్తి పోయారు.

దీంతో ప్రస్తుతం వాడ వాడ నా కే సీ ఆర్ పై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఈ రోజు ఖర్గే సభ సందర్భంగా ఆ విషయం స్పష్టంగా వెల్లడి అయింది. రెండు రోజుల క్రితం ఇదే నల్గొండ లో జరిగిన ముఖ్యమంత్రి కే సీ ఆర్ సభకు జనాలు లేక ఖాళీ కుర్చీలు వెక్కిరించా యి. అయితే మల్లికార్జున ఖర్గే సభకు మాత్రం సభా ప్రాంగణం కిక్కిరిసి పోయింది.



# అంబేడ్కర్, కాన్షీరాం కలలను సాకారం చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం మేడలు వంచి ఓబీసీ రిజర్వేషన్లు సాధించిన ఘనత బీఎస్పీకే దక్కుతుందన్నారు. ఓబీసీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడంలో బీఎస్పీ పాత్ర కీలకమన్నారు. దేశంలో అణగారిన వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాధికారం అందించి సమసమాజ స్థాపనకు కృషి చేస్తున్న ఏకైక పార్టీ బీఎస్పీనేనన్నారు.

**రాజ్యాంగమే ఎన్నికల మేనిఫెస్టో**

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్, బీజేపీల పాలనలో పేదల బతుకులు మారలేదని మాయావతి అన్నారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ కు భారతరత్నను ఇవ్వకుండా అడ్డుకున్న పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. దీని కోసం కాంగ్రెస్ పై పోరాడింది తమ పార్టీనేనన్నారు. బీఎస్పీ అధికారంలోకి వేస్తేనే ఎస్సీ,ఎస్టీ, ఓబీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. దేశంలో బీజేపీ,కాం గ్రెస్ పార్టీలు అణగారిన వర్గాలను అణిచివేసేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. సంపన్న వర్గాల కోసం,సంపన్న వర్గాల చేత నడుపబడుతున్న పార్టీలు బీజేపీ,కాంగ్రెస్ లని ఆరోపించారు. రాజ్యాంగమే ఎన్నికల మేనిఫెస్టోగా ప్రజల విరాళాలతో నడుపబడు తున్న పార్టీ బీఎస్పీయే అన్నారు. మిగిలిన పార్టీలన్నీ ఓట్ల కోసం ఎన్నికల తాయిలాలు ప్రకటిస్తూ ప్రజలను మభ్యపడుతున్నారని ఆరోపించారు.

**బీఎస్పీ అభ్యర్థిపై రాజకీయ కక్షతో దాడి**

అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఇక్కడి ప్రజలను మోసం చేసిందన్నారు మాయావతి. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెర వేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నా రు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కులకు రక్షణ కల్పించడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతి లో కూరుకుపోయిందని ఆరోపించారు. సూర్యాపేట బీఎస్పీ అభ్యర్థి వట్టే జానయ్యపై కొందరు దుండగులు రాజకీయ కక్షతో హత్యాయత్నం చేశారన్నారు. ఆయనకు రక్షణ కల్పించడంలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని మాయావతి ఆరోపించారు. బహుజన రాజ్యం కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్న పార్టీ బీ ఎస్పీయేనన్నారు. బహుజన మహనీయుల స్ఫూర్తితో బహుజనులందరూ రాజకీయంగా ఒక్కటై ఆధిపత్య పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు.

**ఐపీఎస్ ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి**

కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అన్నీ దోపిడీ పార్టీలేనన్న మాయావతి బీఎస్పీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఓబీసీలు, దళితులు, ఆదివాసీలకు సమానంగా పార్టీ అభ్యర్థులను ప్రకటించిందన్నారు. తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఐపీఎస్ ఉద్యోగాన్ని వదిలి రాజకీ యాల్లోకి వచ్చిన డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ను ముఖ్యమంత్రి చేసేందుకు పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలన్నారు.

**కేసీఆర్ పాలనలో లక్ష కోట్ల ప్రజా ధనం దోపిడీ - ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**

కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి సీఎం కేసీఆర్ కుటుంబం 1.20 లక్షల కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేసిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్ 30 శాతం కమీషన్లని అన్నారు. త్యాగాల తెలంగాణలో కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని ఆరోపిం చారు. 1300 మంది విద్యార్థులు అమరులైతే వారి ఆకాంక్షలు నెరవేర్చడంలో కేసీఆర్ సర్కార్ విఫల మైందన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతు న్న ఉక్కు మహిళ మాయావతి నాయకత్వంలో పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలపడుతుందని అన్నారు.

# ఆత్మ బలిదానాల వల్లే తెలంగాణ

- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని సీఎం కేసీఆర్
- మూడేండ్లు నిండకుండనే మేడిగడ్డ కూలిపాయె..
- టీజేఎస్‌చీఫ్‌ప్రొఫెసర్‌కోదండరాం ఫైర్
- నయవంచక పాలనకు బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్‌పార్టీ 'పాలకుర్తి' ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి

**తొర్రూరు, విశాల భారతి:**

ప్రజల ఉమ్మడి పోరాటం, ఆత్మ బలిదానాల వల్లే తెలంగాణ ఏర్పడిందని టీజేఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. తెలంగాణ పీపుల్స్ జేఏసీ, తెలంగాణ సమాఖ్య, జాగో తెలంగాణ, భారత్ బచావో సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మండ లంలోని వెలికట్ట శివారు రామా ఉపేందర్ గార్డెన్ లో పదేండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు అనే అంశంపై చైతన్య సదస్సు నిర్వహించారు. తెలంగాణ పీపుల్స్ జేఏసీ కో కన్వీనర్ కరుణాకర్ దేశాయి అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో కోదండరాం, పాలకుర్తి





నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కీలకోపన్యాసం చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేద న్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కుప్పకూల్చి తెలంగాణ ను కుటుంబ జాగీరుగా మార్చారని విమర్శించారు. కమీషన్ల కక్కుర్తితో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు రీ డిజైన్ చేశారని, మూడేండ్లు పూర్తి కాకముందే మేడిగ డ్డ కుంగిపోవడం కేసీఆర్ దోపిడీకి నిదర్శనమన్నారు. ఒకే కుటుంబం అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకుందని, కాళేశ్వరం ద్వారా జేబులు నింపుకున్నారన్నారు. మీ దృష్టి ఇసుక దందాలు, కాంట్రాక్టుల మీద ఉంది కానీ ప్రజా సంక్షేమం మీద లేదని, సర్కారు నడిపే పద్ధతి ఇది కాదని.. మంది సొమ్ము తినడం మంచిది కాదని చెప్పినందుకే నాతో కేసీఆర్ గొడవ పెట్టుకున్నార ని తెలిపారు. కేసీఆర్ చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెస్తే.. చనిపోయిన వారి త్యాగాలకు ఎలా విలువ కట్టాలని అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున తీర్పు చెప్పే అవకాశం కామారెడ్డి ప్రజలకు దక్కిందని, ఆ స్థానంలో కేసీఆర్ ఓడిపోవడం ఖాయమన్నారు. మే డిగడ్డ కూలినట్లు కేసీఆర్ సర్కారును కూల్చాలన్నారు. ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి టీజేఎస్ మద్దతు తెలుపుతుందన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలనలో మార్పు కోసం ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలన్నారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డికి మద్దతు తెలపాలని కోరారు.

# బీసీ సీఎంను చూడాలనే బీజేపీతో కలిశా

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ తనకు ఎంతో బాలాన్ని ఇచ్చిందని, అదే స్ఫూర్తితో ఏపీలో రౌడీలతో పోరాడుతున్నాని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా హనుమకొండలో నిర్వహించిన విజయ సంకల్ప సభలో పవన్ పాల్గొని ప్రసంగించారు. ఇన్నాళ్లు నేను బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎందుకు విమర్శించలేదని అందరు అడిగారని, ఇక్కడి ప్రభు త్వాన్ని విమర్శించకపోవడానికి ఒక సమస్య ఉంద న్నారు. నాలుగు కోట్ల మంది సకల జనుల సమ్మెకు, 12 వందల మంది యువకుల బలిదానాలపై గౌర వార్థం ఇక్కడ తెలంగాణ నుంచి పుట్టిన పార్టీనే అధి కారంలో ఉండాలనే ఉద్దేశంతో తాను మౌనంగా ఉన్నానని చెప్పారు. 'నా పోరాటానికి తెలంగాణ యువత అండగా ఉంటోంది. ఆంధ్రాలో ఎలా తిరు గుతున్నానో తెలంగాణలో కూడా అలాగే తిరుగుతా. ఏ మార్పు కోసం తెలంగాణ బిడ్డలు చనిపోయారో అది సాధిస్తా. తెలంగాణ ఇచ్చిన స్ఫూర్తితోనే పదే ళ్లుగా పార్టీ నడుపుతున్నా. బలిదానాలపై ఏర్పడిన రాష్ట్రం అవినీతిమయం కావడం బాధ కలిగించింది. తెలంగాణలో దళిత ముఖ్యమంత్రిని చూడలేకపో యాం. బీసీ ముఖ్యమంత్రినైనా చూడాలని బీజేపీతో కలిశాను. నాకు ఆంధ్రా జన్మనిస్తే.. తెలంగాణ పునర్జన్మ ఇచ్చింది. నాడు తెలంగాణకు మద్దతు ఇచ్చిన వారిలో నేనూ ఒకడిని. వచ్చే ఏడాది నుంచి తెలంగాణలోనూ పర్యటిస్తా. కమలం గుర్తుకు ఓటు వేసి.. రావు పద్మ, ఎర్రబెల్లి ప్రదీప్‌ను గెలిపించాలి' అని ఓటర్లకు పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. తెలం గాణలో జనసేన తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. బీసీలు సీఎం స్థానంలో కూర్చోవాలని తహతహలాడుతున్నానని చెప్పారు. తెలంగాణలో కమీషన్ల రాజ్యం నడుస్తోందని విమర్శలు గుప్పిం చారు. బీజేపీ, జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



# జనసేనతో మాకు పొత్తు ఉంది

**ఏపీ బీజేపీ స్టేట్ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అది బీజేపీ తోనే సాధ్యమని ఏపీ బీజేపీ స్టేట్ చీఫ్ దగ్గు బాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. ప్రజల పాలన కావాలా? కుటుంబ పరిపాలన కావాలా? తేల్చుకో వాలన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపక్ రెడ్డి తరపున ఆమె ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ.. తెలంగాణలో నాయకులు మంత్రులు అవినీతిలో కూ రుకుపోయారని ఆరోపించారు. ఇక్కడ ఉన్నటువంటి ప్రభుత్వం అన్ని విషయాల్లోనూ విఫలమైందని విమ ర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాలు విషయంలో ఈ ప్రభుత్వం ఏం చేసిందో అందరికి తెలుసన్నారు. ఏ పార్టీ కి ఓటు వేస్తే న్యాయం జరుగుతుందో ప్రజలు గమనించాలన్నారు. మా పొత్తు ఉన్నది జనసేనతో అని.. మిగిలిన విషయాలు హై కమాండ్ చూసు కుంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ఒక కమ్యూనిటీ కి సంబంధించి నట్టుగా ఉందని, భూములు కూడా అమ్ముతాం అంటున్నారు అది కరెక్ట్ కాదని అన్నారు.

# తల, తోక లేకుండా మాట్లాడుతున్రు..

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తల, తోక లేకుండా మాట్లాడటం కేసీఆర్ కుటుం బానికి అలవాటని, ఆయనకు దమ్ము, ధైర్యం ఉంటే మెడికల్ కాలేజీల కోసం రాసిన ఉత్తరాలు బయటపె ట్టాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమాజిగూడలోని బీజేపీ మీడియా సెంటర్ లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ సిగ్గు లేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోలేదని దుయ్యబట్టారు. బీసీ సీఎం నినాదంతో ఎన్నికలకు వెళ్తున్నామని, తమకు బీసీ సంఘాల మద్దతు కూడా ఉందన్నారు. బీసీ సీఎంను చేసే దమ్ము, ధైర్యం కాంగ్రెస్ కు ఉందా అని ఆయన ప్రశ్నించారు. దళితుడిని సీఎం చేసే దమ్ము కేసీఆర్ కు ఉందా అని నిలదీశారు. ముఖ్యమంత్రి.., తన కొడుకు కేటీఆర్ ను సీఎం చేసినట్టు ఫాంహౌజ్ లో నిద్రపోయి పగటి కలలు కంటున్నారని చురకలంటించారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే అవినీతి, అస్థిరత తప్పదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్.. ఫ్యామిలీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలని మండిపడ్డారు. అవినీతి, బంధు ప్రీతి ఆ పార్టీల విధానమని ఫైరయ్యారు. రీజనల్ రింగ్ రోడ్ ఎందుకు ఆలస్యమవుతుందో సీఎం సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని రైతులు డిసెంబర్ 3వ తేదీ వరకు వడ్లను అమ్ముకోవద్దని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. బీజేపీ అధికారంలోకి రాబో



తోందని, వరి కనీస ధర రూ.3,100కు పెంచుతోం దని ఆయన చెప్పారు. రైతుల దగ్గర నుంచి డబ్బులు వసూల్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ చెప్ప లేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో అధికారం లోకి వచ్చాక కూడా రైతులకు ఉచిత కరెంట్ అందిస్తా రని ఆయన పేర్కొన్నారు. కంపెనీలు దొంగతనంగా వాడుకునే విద్యుత్ బిల్లును సైతం రైతుల ఖాతాలో వేస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. అకౌంటబులిటీ కోసమే మీటర్లు పెట్టాలని నిర్మలా సీతారామన్న చెప్పా రని, తను మాట్లాడింది వాస్తవమేనని ఆయన పేర్క రొన్నారు. ఒక మహిళా మంత్రిని పట్టుకుని సిగ్గుందా అని మాట్లాడానికి కేసీఆర కు సిగ్గుందా అని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.

# ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌పై కేసు నమోదు

**మొదటిపేజీ తరువాయి**

6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఉండటంతో ఆ విషయాన్ని అక్బరుద్దీన్‌కు చెప్పేందుకు సీఐ ప్రయత్నించారు. అక్బరుద్దీన్ తనను చూసి... స్టేజ్ దిగి ఇక్కడి నుంచి వెళ్లాలని తన విధులకు ఆటంకం కలిగించారని సీఐ ఫిర్యా దులో పేర్కొన్నారు. దీంతో అక్బరుద్దీన్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. సంతోష్ నగర్ ఘటనలో పోలీసులతో అక్బరుద్దీన్ వ్యవహరించిన తీరుపై హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్య స్పందించారు. 'గత రాత్రి జరిగిన విషయంపై విచారణ చేస్తున్నాం. అక్బరుద్దీన్‌పై కేసు నమోదు చేశాం. ఆయన విజ్ఞత లేకుండా మాట్లాడారు. నిత్యం పోలీసులు ప్రజల కోసమే పని చేస్తున్నారు. మర్యాదగా చెబితే వారికి గౌరవం.. మాకూ గౌరవంగా ఉంటుంది' అని సీపీ అన్నారు.

# 80 సీట్లకు ఒక్కటి తగ్గినా ఏ శిక్షకైనా రెడీ

**మొదటిపేజీ తరువాయి**

పోడు భూములకు పట్టాలు ఇచ్చాం, ఎస్టీలకు రిజర్వే షన్ కల్పించాం, అందుకే మాది ఇందిరమ్మ రాజ్యమే. మాది దోపిడీల రాజ్యం కాదు, దొరల రాజ్యం కాదు, ఇసుక మాఫియా, భూ కబ్జాల మాఫియా, కమీషన్లు వసూలు చేస్తూ, ఆడబిడ్డల పుస్తెలు ఎత్తుకెళ్లే బీఆర్ఎస్ దొరల రాజ్యాన్ని తరిమి కొడదాం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని మంచి పనులే.. పేదల సంక్షేమానికి కొదువ ఉండదని రేవంత్ రెడ్డి వి వరించారు. బోధన్ ఏసీపీ తన విధులు తాను చేసుకో కుండా బీఆర్ఎస్ కార్యకర్తలా వ్యవహరిస్తే డిసెంబర్ 9 తర్వాత ఏం జరుగుతుందో గుర్తుపెట్టుకోవాలన్నారు రేవంత్ రెడ్డి. మా కార్యకర్తలను ఏసీపీ కొడుతున్నాడని మా నాయకులు చెబుతున్నారని ఇంకా 15 రోజులు మాత్రమే మిగిలి ఉందని.. మా కార్యకర్తలను ఇబ్బందు లు పెడుతున్న వారి పేర్లు మా నాయకులు రెడ్ డైరీలో రాసుకుంటున్నారని చెప్పారు. ఆ తర్వాత ఏం జరుగు తుందో మీరో ఆలోచన చేసుకోవాలని రేవంత్ రెడ్డి హె చ్చరించారు.పదేళ్లలో కేసీఆర్ ఏ సమస్యను తీర్చలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. పోడు భూముల సమస్య తీర్చలేదు.. లంబాడాలను ఆదుకోలేదు మంచిప్ప ప్రాజెక్టును పూర్తి చేయ లేదని మండిపడ్డారు. వంద రోజుల్లో నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పి పదేళ్లయినా హామీ నెరవేర్చలేదు. అందుకే కవితను ఇక్కడి రైతాంగం బండకేసి కొట్టారు అన్నారు. అందుకే అప్పటి నుంచి కేసీఆర్ ఈ ప్రాంత రైతులపై కక్ష కట్టిం డు అని ఆరోపించారు. ఆర్టీసీ చైర్మన్ గా ఉన్న ఇక్కడి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిర్లక్ష్యంతో ఆర్టీసీ కార్మికుల హక్కులను కాలరాశారు. 50 మంది ఆర్టీసీ కార్మికుల ను పొట్టనబెట్టుకున్నారని విమర్శించారు. ఆర్టీసీ కార్మి కులను పొట్టనపెట్టుకున్న బాజిరెడ్డి గోవర్ధన్ ను వంద మీటర్ల గోతి తీసి పాతిపెట్టాలన్నారు. అయ్య బక్కోడు.. కొడుకు తిరుగుబోతోడు. ప్రజలను ఆదుకోవాలంటే ఒక్కరూ ముందుకు రారు.ఎర్రజొన్న రైతులపై పెట్టిన కేసులు ఎత్తేయలేదు. పసుపు బోర్డు తెస్తానన్న గుండోడు ఎక్కడికో పోయిండు. అని రేవంత్‌రెడ్డి తెలిపారు. బక్కోన్ని బక్కోన్ని అని చెప్పుకునే కేసీఆర్... లక్ష కోట్లు దిగమింగాడు..10వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు అందుకే ఈ ఎన్నికల్లో కేసీఆర్ కు తగిన గుణపాఠం చె ప్పాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నేను పాదయా త్ర చేసినప్పుడు ఈ ప్రాంత యువకులు నన్ను ఇక్కడి నుంచి పోటీ చేయమని అడిగారు. అధిష్ఠానం నన్ను కా మారెడ్డిలో పోటీ చేయమని ఆదేశించిందన్నారు. నిజా మాబాద్ జిల్లా ప్రజలు ఎటువైపు ఉంటారో.. ఆ పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది. జిల్లాలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ ఉంటే 2 వేలే పింఛన్ ఇస్తారని అదే కేసీఆర్‌ను బొంద పెడితే ఇందిర మ్మ రాజ్యంలో 4 వేల పింఛన్ ఇస్తామన్నారు.

**అబద్ధాలు చెప్పడంలో కేసీఆర్ తో ఎవరూ పోటీ పడలేరు**

అబద్ధాలు చెప్పి మోసం చేయడంలో కేసీఆర్ తో ప్రపం చంలోనే ఎవరూ పోటీ పడలేరని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. బుధవారం నారాయణఖే డ్ నియోజకవర్గంలో జరిగిన విజయభేరి జనసభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. బసవేశ్వర, సంగమే శ్వర ప్రాజెక్టులను ఏడాదిలో పూర్తి చేస్తామని కేసీఆర్ చెప్పిండు..కుర్చీ వేసుకుని కూర్చుని ప్రాజెక్టులు కడత మన్న కేసీఆర్ ... మందేసి ఫామ్ హౌస్ లో పడుకున్నా వా? నల్లవాగు లిఫ్ట్ పూర్తి చేసి రైతులను ఆదుకుంటామ ని కేసీఆర్ మాట తప్పిండు అని వ్యాఖ్యానించారు. ఇం దిరమ్మ రాజ్యంలో నారాయణ్ ఖేడ్ ను అభివృద్ధి చేసే బాధ్యత మాదన్నారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ను గెలిపిస్తే ప్రత్యేక నిధులతో ఇక్కడి తండాలను అభివృద్ధి చేస్తామ ని హామీ ఇచ్చారు. సర్పంచులకు బిల్లులు రావాలంటే నియోజకవర్గంలో భూపాల్ రెడ్డిని బండకేసి కొట్టాల న్నారు. కేసీఆర్ తాత దిగొచ్చినా.. నారాయణ్ ఖేడ్, జహీరాబాద్ పార్లమెంటు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీ ఉత్సాహం చూస్తోంటే నారాయణ్ ఖేడ్ గడ్డపై సంజీవ రెడ్డి 50 వేల మెజారిటీతో గెలవడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో సురేష్ షెట్కార్ ని పార్లమెంటు సభ్యుడిగా గెలుపించుకునే బాధ్యత మాది అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**కేసీఆర్ ను గజ్వేల్ లో ఓడించాలి.. పొలిమేరలకు తరమాలి**

కేసీఆర్ ను గజ్వేల్ లో ఓడించాలి.. పొలిమేరలకు తరమాలి అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలు పునిచ్చారు. బుధవారం గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన విజయభేరి జనసభలో రేవంత్ రెడ్డి ప్రసం గించారు. కేసీఆర్ ను మీరు పాతాళానికి తొక్కాలను కుంటే.. కామారెడ్డికి పారిపోయిండు..కామారెడ్డికే కాదు.. కన్యాకుమారికి పారిపోయిన ప్రజలు కేసీఆర్ ను ఓడించి తీరతారు అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఇక్కడికి వచ్చినప్పుడు ఎట్లుండే.. ఇయ్యాల ఎర్రవల్లి లో ఎట్లుండు గమనించాలన్నారు. రైతుల మేలుకంటే కేసీఆర్ తన ఫామ్ హౌస్ కు నీళ్లు తీసుకపోయేందుకె ప్రాధాన్యతనిచ్చిండు అని విమర్శించారు.

ఈ ప్రాంత రైతుల భూములను ముంచి.. ఆయన బంధువుల భూములను కాపాడుకుండు అని రేవంత్ రెడ్డి విమర్శించారు. రైతుల వడ్లు కొనని కేసీఆర్... ఆయన ఫామ్ హౌస్ లో పండిన వడ్లను కావేరి సీడ్స్ కు క్వింటా రూ.4500లకు అమ్ముకుండు.. కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఏమైనా బంగారం పండుతుందా? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ను రెండు సార్లు ఎమ్మెల్యేను చేస్తే... మల్లన్న సాగర్ లో మిమ్మల్ని నిండా ముంచిండు. కొండపోచమ్మలో మిమ్మల్ని తోసిండు, రంగనాయక్ సాగర్ లో ముంచిండు అని రేవంత్ రెడ్డి విమర్శించా రు. ముంపు బాధితుల పక్షాన ఆనాడు ఏటీగడ్డ కిష్టాపూ ర్ లో నేను దీక్ష చేశా. అధికారంలోకి రాగానే ముంపు బాధితులకు నష్ట పరిహారం ఇచ్చే బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు."నేను ఇక్కడికి వస్తున్నానని కేసీఆర్ కొడంగల్ పోయిండు..నా నోరు తెరిస్తే కంపు అని కొడంగల్ లో కేసీఆర్ అంటుండు. ఇద్దరం పోదాం... డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసుకుందాం. ఎవరి నోట్లో కంపు ఉందో తేలుద్దాం... పొద్దున లేస్తే ఎత్తుడు పోసుడే నీ పని.. నీతో నాకు పోలికా?'' అని రేవంత్ రెడ్డి కేసీఆర్ కు కౌంటర్ ఇచ్చారు.కేసీఆర్ ఓడిపోతే ఫామ్ హౌస్ లో పడుకొనివ్వం.. ముమ్మాటికీ దోచుకున్న సొమ్మును కక్కిస్తామని రేవంత్ రెడ్డి వ్యాఖ్యా నించారు. బక్కోడు కాదు... లక్షకోట్లు మింగి, పదివేల ఎకరాలు దోచుకున్న బకాసురుడు కేసీఆర్ అని విమ ర్శించారు. గజ్వేల్ లో కేసీఆర్ ను ఓడించండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాది అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.




# కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం అంధకారమే..

- తెలంగాణకు భరోసా.. బీఆర్ఎస్ పాలన
- అసైన్డ్ ల్యాండ్స్ఉన్నవారికి యాజమాన్య హక్కులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ మంత్రి కేటీఆర్
- కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా చౌటుప్పల్‌లో రోడ్‌షో

**చౌటుప్పల్, విశాల భారతి:** కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణ అంధకారంలోకి వెళ్తుందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్‌లో మునుగోడు బీఆర్ఎస్అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఆయన రోడ్ షో నిర్వహించారు. గతంలో కాంగ్రెస్‌లో గెలిచిన అభ్యర్థి బీజేపీలోకి వెళ్లారని.. ఆయన అక్కడికి ఎందుకు వెళ్లారో మునుగోడు ప్రజలకు తెలుసని చెప్పారు. ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించిన మంత్రి.. అన్నదాతకు భరోసా.. బీఆర్ఎస్‌యేనని వ్యాఖ్యానించారు. 60 ఏండ్ల పాటు మునుగోడు ప్రజలను ఇబ్బంది పెట్టింది ఎవరని ప్రశ్నించారు. 55 ఏళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా రైతుబంధు ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. 3 గంటల కరెంట్ చాలని టీపీసీసీ చీఫ్‌రేవంత్ రెడ్డి చెబుతున్నారని.. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ సరిపోతుందో? లేదో? ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. కరెంట్ కావాలో? కాంగ్రెస్ కావాలో? తేల్చుకోవాలన్నారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పింఛన్‌ను రూ.5 వేలకు పెంచుతామని తెలిపారు. సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.3 వేలు ఇస్తామని భరోసా ఇచ్చారు. అసైన్డ్ భూములు ఉన్న వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తామని.. మునుగోడులో 30 పడకల ఆసుపత్రి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ సిద్ధాంతాలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో అమలు చేస్తున్నారని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రధాని మోడీని రేవంత్ ఒక్కసారి కూడా విమర్శించలేదని చెప్పారు. కాంగ్రెస్ హవా అనేది సామాజిక మాధ్యమాల్లో ప్రచారం మాత్రమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. 80 సీట్లలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నరేళ్లలో మైనార్టీలకు చాలా చేశామని.. వారి మద్దతు తమకే ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు రాగానే జాబ్ క్యాలెండర్‌పై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. అలాగే రైతు బంధు చెల్లింపులకు అనుమతివ్వాలని ఈసీని 2 సార్లు కోరామని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. పీఎం కిసాన్‌కు లేని అడ్డంకి రైతుబంధుకు ఎందుకు అని నిలదీశారు. ‘‘మునుగోడు ప్రజలను అంగడి సరుకుల్లా కొనేందుకు డబ్బు మదంతో పచ్చి రాజకీయ వాది కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీ ముందుకు వస్తున్నాడు.. డబ్బు మదాన్ని అణిచివేసే సత్తా మీ వద్ద ఉంది. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్లను భారీ మెజారిటీతో గెలిపించాలి. డబ్బు మదంతో అహంకార పూరితంగా వ్యవహరిస్తున్న రాజగోపాల్ రెడ్డిని చిత్తుగా ఓడించాలి. కాంగ్రెస్ హయాంలో ఫ్లోరైడ్ తో బాధలు పడ్డారు. అలాంటి కాంగ్రెస్ మళ్లీ వచ్చి మభ్య పెట్టాలని చూస్తున్నారు. ఉద్యమ సమయంలోనే ఫ్లోరైడ్ ప్రాంతాల్లో పర్యటించిన నాకు ఈ ప్రాంత సమస్యలు తెలుసు’’అని కేటీఆర్అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకులు కర్నె ప్రభాకర్, రాపోలు ఆనంద్ భాస్కర్, పాల్వాయి స్రవంతి, పల్లె రవికుమార్ బీఆర్ఎస్‌నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికారు.







# సకల జనుల సంక్షేమం బీజేపీతోనే సాకారం

- మునుగోడు బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి
- ప్రచారంలో దూసుకుపోతున్న కాషాయ దండు

**మునుగోడు, విశాల భారతి:** సకల జనుల సంక్షేమం బీజేపీ తోనే సాకారమవుతుందని మునుగోడు బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడెం, మునుగోడు, చండూరు మండలాల్లోని చర్లగూడెం, వెంకపల్లి తండా, పడమటి తండా, తూర్పుతండా తదితర గ్రామాల్లో పర్యటించారు. కృష్ణారెడ్డి ఇంటింటికీ, గడప గడపకు వెళ్లి ఓటర్లను కలిసి వారితో మాట్లాడారు. అనంతరం నిర్వహించిన రోడ్‌షోలలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబపాలనకు అంతిమఘడియలు మొదలయ్యాయని, ప్రజల్లో బీఆర్ఎస్‌పై నమ్మకం పోయిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా.. బీజేపీ హైకమాండ్‌మేనిఫెస్టో రూపొందించిందన్నారు. మహిళలకు 10 లక్షల ఉద్యోగాలు, ఫ్రీగా 4 గ్యాస్ సిలిండర్లు.. ఇలాంటి 10 అంశాలతో బీజేపీ ప్రజామోద మేనిఫెస్టో రూపొందించడం గొప్ప విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవతో రాష్ట్రానికి పసుపుబోర్డు వస్తుందని, దానితో పాటు పలు రకాల ప్రాసెసింగ్ యూనిట్లు కేంద్రం రాష్ట్రానికి తీసుకొస్తుందన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తామని కృష్ణారెడ్డి తెలిపారు. ఉచిత విద్య , వైద్యం కు బీజేపీ ప్రభుత్వం ఫస్ట్‌ప్రియారిటీ ఇస్తుందని చెప్పారు. దగాచేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌ను తిప్పి పంపేందుకు మునుగోడు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.

**కృష్ణారెడ్డి సతీమణి రజిత ప్రచారం..**

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చలమల్ల కృష్ణారెడ్డి సతీమణి రజితమ్మ మునుగోడు మండలం నరసింహాపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా రజితమ్మ గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కృష్ణారెడ్డి కమలం పువ్వు గుర్తుపై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. మునుగోడు పేదల కష్టాలు పోవాలంటే బీజేపీ పార్టీకి ఈ సారి అవకాశం ఇచ్చి చూడాలన్నారు. ఏది ఏమైన మునుగోడు గడ్డమీద కాషాయం జెండా ఎగరేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు.






# బీజేపీ, కాంగ్రెస్లు ప్రజల సమస్యలు తీర్చలేవు

- ఓటు అంటే ఐదేళ్ల భవిష్యత్
- ఎన్నికల్లో బీజేపీకి ఒకటే సీటు
- మీటర్లు, బిల్లు లేకుండా రైతులకు బీఆర్ఎస్ 24 గంటల కరెంట్
- మంత్రి హరీశ్ రావు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఓటు అంటే ఐదేళ్ల భవిష్యత్ అని బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్రావు పేర్కొన్నారు. దుబ్బాకలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఎన్నికల్లో బీజేపీ గెలిచింది ఒక సీటు మాత్రమేనని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో కూడా బీజేపీకి ఒక సీటు మాత్రమే వస్తుందని జోస్యం చెప్పారు. ఒక సీటు వచ్చే బీజేపీ... రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందా? అని మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల సమస్యలు తీర్చలేవని మంత్రి హరీశ్రావు అన్నారు. గతంలో దుబ్బాక ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు నెరవేరాయా? అని ప్రజలను అడిగారు. బీజేపీని నమ్మితే ఆగం అవుతామని ప్రజలే చెబుతున్నారని.. రాష్ట్రంలో బీజేపీ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీలను ఇస్తోందని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే భూములు లాక్కుంటారని.. అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మళ్లీ బీఆర్ఎస్ వస్తే అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. "ముఖ్యమంత్రి కేసీఆర్ అంటే ప్రజలకు నమ్మకం. బీజేపీ వస్తే బోరు బావులకు మీటర్లు వస్తాయి. మీటర్లు పెట్టలేదని కేంద్రం రూ.25 వేల కోట్లు తెలంగాణకు ఇవ్వలేదు. మీటర్లు పెట్టనందునే రూ.25 వేల కోట్లు ఇవ్వలేదు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటే. తెలంగాణలో 24 గంటల పాటు కేసీఆర్ సర్కార్ కరెంట్ ఇస్తుంటే.. కర్ణాటకలో 5 గంటలే కరెంట్ ఇస్తున్నామని డీకే శివకుమార్ చెబుతున్నారు. మీటర్లు, బిల్లు లేకుండా రైతులకు మేం 24 గంటల కరెంట్ ఇస్తున్నాం." అని హరీశ్ రావు పేర్కొన్నారు.

గతంలో ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ నెరవేర్చారని మంత్రి హరీశ్ రావు తెలిపారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే పింఛను రూ.5 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. అలాగే బీడీ కార్మికులపై కేంద్రం జీఎస్టీ వేసిందని విమర్శించారు. బీడీ కార్మికులకు పింఛను ఇచ్చి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ రాకముందు ఇంటింటికి మంచి నీళ్లు వచ్చేవా? అని ప్రజలను మంత్రి హరీశ్రావు ప్రశ్నించారు. స్వార్థ రాజకీయాలతో అబద్ధాలకు పునాదుల మీద కాంగ్రెస్, బీజేపీలు పబ్బం గడుపుతున్నాయని మంత్రి హరీశ్రావు అన్నారు. మేనిఫెస్టోతో పాటు రామక్క పాటను కూడా కాంగ్రెస్, బీజేపీ నఖల్ కొట్టారన్నారని వెల్లడించారు. రామక్క పాట తెలంగాణలో దుమ్ము రేపుతున్నదని స్పష్టం చేశారు. పార్టీ కాదు, కేసీఆర్ మీద ప్రేమతో కల్వకుర్తికి చెందిన ఒక చెల్లి రాసిన పాటకు కాంగ్రెస్, బీజేపీ గుండెలు జల్లుమంటున్నాయని వివరించారు.

అనంతరం మంత్రి హరీశ్రావు సిద్దిపేట జిల్లా భూంపల్లి అక్బర్‌పేటలో బీఆర్ఎస్ రోడ్ షోలో పాల్గొన్నారు. కేసీఆర్ వచ్చాక ఒక్క గుంట కూడా ఎండలేదని పేర్కొన్నారు. భూములు లాక్కొంటామని రఘునందన్ అంటున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు రఘునందన్‌రావు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రభుత్వం భూములను ఎందుకు లాక్కొంటుంది? అని ప్రజలను మంత్రి ప్రశ్నించారు. రఘునందన్‌రావు అసత్యాలు చెబుతున్నార్న ఆయన.. అసైన్డ్ భూములపై పూర్తి యాజమాన్యపు హక్కులు ఇస్తామని స్పష్టం చేశారు.

# బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర రాజకీయాలకు ఐటీ దాడులే నిదర్శనం

వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బీఆర్ఎస్, బీజేపీ కుట్ర రాజకీయాలకు ఐటీ దాడులే నిదర్శనమని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఎన్నికల్లో ఓటమి భయంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రత్యర్థులను నైతికంగా ఎదుర్కొలేక అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఐటీ దాడులకు పాల్పడుతున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులపై చేస్తున్న ఐటీ, ఈడీ దాడులకు ప్రధాని మోదీ కూడా కేసీఆర్‌కు సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు ఒకే తానులోని ముక్కలని ట్విటర్ వేదికగా షర్మిల మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ గల్లీలో కుస్తీ పడుతూ దిల్లీలో దోస్తీ నడుపుతున్నారని విమర్శించారు. తెరచాటు రాజకీయాలకు ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారన్నారు. సోదాల పేరుతో కాంగ్రెస్ నాయకులను, ఆ పార్టీ మద్దతుదారులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, దీనిని ప్రజలు హర్షించరని తెలిపారు. లిక్కర్ స్కాంలో కవితపై ఎలాంటి చర్యలు లేవని, భూకబ్జాలతో అడ్డగోలు దోపిడీకి పాల్పడిన భారాస నాయకులపై ఐటీ, ఈడీ సోదాలు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. ప్రజలు అధికారం కట్టబెట్టింది ప్రజాసేవ కోసం కానీ ప్రతిపక్షాలను అణగదొక్కేందుకు కాదన్నారు. కేసీఆర్, మోదీ పాలనకు తెలంగాణ ప్రజలు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వబోతున్నారని షర్మిల పేర్కొన్నారు.



# కర్ణాటకలో కాంగ్రెస్ చీట్ చేసింది

- రాష్ట్రం దివాళా తీస్తోంది..
- ఉత్తుత ప్రామిస్ లు చేస్తోంది
- కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ 5 గ్యారంటీలు ఇచ్చిందని, కానీ గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజలను చీట్ చేసిందని కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప విమర్శలు చేశారు. సోమాజిగూడలోని బీజేపీ మీడియా సెంటర్ లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం దివాళా తీసిందని మండిపడ్డారు. అయితే ఇప్పుడు తెలంగాణ ఎన్నికల్లో 6 గ్యారంటీలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తోందని వ్యాఖ్యానించారు. ఎంప్టీ ప్రామిస్ లు చేస్తూ మోసగిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ను ఎవరూ నమ్మే పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు.

# ఆధిపత్య రాజకీయాలకు చరమగీతం పాడుదాం

తెలంగాణ ఉద్యమకారుల పిలుపు



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** f ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుతో రాష్ట్రం బాగుపడుతుందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి, స్వయం పాలన ద్వారా తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందని నమ్మి కేసీఆర్‌కు రెండు పర్యాయాలు అధికారం అప్పగిస్తే ఆధిపత్య రాజకీయాలతో అన్ని వర్గాలను అణచివేశారని తెలంగాణ ఉద్యమకారులు వేదిక నాయకులు అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర సమన్వయకర్త సాయిని నరేందర్, సామాజిక తెలంగాణ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ వెన్నపూజ పరశురాజ్ లు ‘‘దోపిడి పాలనను అంతం చేద్దాం తెలంగాణను రక్షించుకుందాం’’ అనే పేరుతో బుధవారం సిరిసిల్ల నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో కరపత్రాలు పంచి ప్రచారం చేశారు. సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ సెంటర్ లో వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసి కేసీఆర్‌ను గద్దెనెక్కించిన ఉద్యమకారులే నేడు వారిని గద్దె దించే పోరులో ముందుండాలని పిలుపునిచ్చారు. దుష్టపాలన అంతం ఉద్యమకారుల పంతంగా మారాలని, నిరుద్యోగులను చెరబట్టిన ఆ ముగ్గురి ఓడించుట కోసం నిరుద్యోగులు వేలాదిగా సిరిసిల్ల, కామారెడ్డి, సిద్ధిపేటకు తరలిరావాలని పిలుపునిచ్చారు. మళ్లీ బి ఆర్ ఎస్ అధికారంలోకి వస్తె తెలంగాణలో రైతులు, చేనేతలు, నిరుద్యోగులు బతికే పరిస్థితి ఉండదని అన్నారు. చేనేతలకు నిలయమైన సిరిసిల్ల, కామారెడ్డి, సిద్ధిపేటలో ఆ ముగ్గురిని ఓడించి ఆధిపత్య రాజకీయాలకు అడ్డు కట్ట వేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చేలకుండా జాగ్రత్త పడాలని, బి సి ముఖ్యమంత్రి పేరుతో బిజెపి చేస్తున్న కుట్రలను, మాదిగ ఓట్లను చీల్చడానికి మంద కృష్ణ చేస్తున్న కుటిల రాజకీయాలను అర్థం చేసుకొని బి ఆర్ ఎస్ ను ఓడించే శక్తిగల కాంగ్రెస్ కు ఏక పక్షంగా ఓట్లేసి తెలంగాణను రక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఇటికాల నర్సయ్య, న్యాయవాదులు చౌటుపల్లి వేణుగోపాల్, నాగేంద్ర, అనిల్, మరుపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో మోడీ మూడు రోజుల టూర్

**25, 26, 27 తేదీల్లో ప్రచారం**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. మూడు రోజులపాటు రాష్ట్రంలో ప్రధాని ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు. ఏకంగా సీఎం కేసీఆర్ బరిలో ఉన్న కామారెడ్డిలో ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈనెల 25వ తేదీన కామారెడ్డి, రంగారెడ్డిలో ప్రధాని ప్రచారం చేయనున్నారు. 26వ తేదీన దుబ్బాక, నిర్మల్ బహిరంగసభల్లో పాల్గొంటారు. ఈనెల 27న మహబూబాబాద్, కరీంనగర్ లో నిర్వహించే బహిరంగసభలతోపాటు హైదరాబాద్ లో నిర్వహించనున్న రోడ్డు షో పాల్గొననున్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా ప్రధాని ఈ నెల 25న రాత్రి రాజ్ భవన్ లో బస చేయనున్నారు. తెలంగాణ పర్యటన కోసం ఈ నెల 25న మధ్యాహ్నం 1:25 గంటలకు ప్రధాని దుండిగల్ విమానాశ్రయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2:15 నుంచి 2:55 వరకు కామారెడ్డి బహిరంగసభలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 4:05 గంటలకు రంగారెడ్డి జిల్లాకు చేరుకుంటారు. సాయంత్రం 4:15 గంటల నుంచి 4:55 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. బహిరంగ సభ అనంతరం అక్కడి నుంచి బయల్దేరి 7:35 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన రాజ్ భవన్ కు ఆయన చేరుకుంటారు. ఆ రోజు రాత్రి రాజ్ భవన్ లోనే బస చేయనున్నారు. ఈ నెల 26న దుబ్బాక, నిర్మల్ బహిరంగసభల్లో పాల్గొంటారు. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు కన్హయ్య శాంతివనంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా మధ్యాహ్నం 2 గంటలకు దుబ్బాకకు వెళ్తారు. మధ్యాహ్నం 2:15 గంటల నుంచి 2:45 వరకు దుబ్బాకలో నిర్వహించే బహిరంగసభలో పాల్గొంటారు. దుబ్బాక సభ అనంతరం నిర్మల్ లో నిర్వహించే సభకు మోడీ హాజరుకానున్నారు. మధ్యాహ్నం 3:45 గంటల నుంచి సాయంత్రం 4:25 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడి నుంచి దుండిగల్ విమానాశ్రయానికి చేరుకుని సాయంత్రం 5:45 గంటలకు తిరుపతికి బయలుదేరనున్నారు. ఈ నెల 27న తిరుపతి నుంచి బయలుదేరి ఉదయం 11:30 గంటలకు హకీంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి మహబూబాబాద్ చేరుకుని మధ్యాహ్నం 12:45 గంటల నుంచి 1:25 గంటల వరకు నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. మహబూబాబాద్ బహిరంగ సభ అనంతరం నేరుగా కరీంనగర్ బయలుదేరనున్నారు. 2:45 గంటల నుంచి 3:25 గంటల వరకు కరీంనగర్ నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 4:40కి హైదరాబాద్ చేరుకుంటారు. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించే రోడ్ షోలో పాల్గొంటారు. బేగంపే విమానాశ్రయం నుంచి ఈ రోడ్ షో ప్రారంభం కానుంది. రోడ్ షో అనంతరం నేరుగా హైదరాబాద్ నుంచి 6:25 గంటలకు ఢిల్లీకి తిరుగుపయనం కానున్నారు.

# ‘భాగ్యనగర్’ గా హైదరాబాద్

- అధికారంలోకి రాగానే మారుస్తాం
- త్వరలోనే యూనిఫాం సివిల్ కోడ్ బిల్లు
- ఒకరికి ఒక భార్యే ఉండాలి
- అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
బీజేపీ అధికారంలోకి రాగానే హైదరాబాద్ పేరును మారుస్తామని, భాగ్యనగర్ గా మారుస్తామని అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చార్మినార్ లో బుధవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. త్వరలోనే యూనిఫాం సివిల్ కోడ్ బిల్లును తీసుకొస్తామన్నారు. ఒక వ్యక్తికి ఒక భార్య మాత్రమే ఉండాలని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ముస్లిం సమాజం కూడా దీనికి మద్దతు ఇస్తోందన్నారు. బీఆఆర్ఎస్, కాంగ్రెస్ ఒక వర్గానికి మాత్రమే మద్దతిస్తోందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ దేశం కోసం ఆలోచిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. అస్సాంలో మదర్సాలను సాధారణ పాఠశాలలుగా మార్చినట్లుగా హిమంత తెలిపారు. ఒక వర్గం కోసం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించడంలేదని తెలంగాణ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలీసులపై దౌర్జన్యం చేయడాన్ని చూస్తున్నామని ఆయన వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంటే అలా చేయగలరా అని ఆయన ప్రశ్నించారు. మార్పు కావాలనుకుంటే బీజేపీకి ప్రజలు ఓటు వేయాలని హిమంత బిశ్వశర్మ కోరారు.




# గోషామహల్ లో ఇతర పార్టీలకు నో చాన్స్..

- రాజాసింగ్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం
- బీజేపీ నేత విక్రమ్ గౌడ్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** గోషామహల్ నియోజకవర్గంలో ఇతర పార్టీలకు తావు లేదని, రాజాసింగ్ గెలుపు కోసం ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి చేస్తున్నారని, ఆయన్ను గెలిపిస్తామని బీజేపీ నేత విక్రమ్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాజాసింగ్ కు మద్దతుగా విక్రమ్ గౌడ్ గోషామహల్ నియోజకవర్గం జాంబాగ్ డివిజన్ లో పర్యటించారు. ఓట్లు అభ్యర్థించారు. అలాగే వినోబా నగర్, ఓం నగర్, సేవక్ నగర్, భరత్ నగర్, ఎస్డీ నగర్ లో ఆయన ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ.. గోషామహల్ లో ఎవరెన్ని కుట్రలు చేసినా రాజాసింగ్ హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తంచేశారు.

# హైదరాబాద్ కు నడ్డా

**నిజామాబాద్, సంగారెడ్డిలో సభలకు హాజరు**



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా బుధవారం హైదరాబాద్ కు వచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం నిజామాబాద్, సంగారెడ్డిలో నిర్వహించే సభలకు హాజరుకానున్నారు. కాగా బుధవారం రాత్రి ఆయన ఐటీసీ కాకతీయలో బస చేశారు. గురువారం ఉదయం బీజేపీ ముఖ్య నేతలతో ఆయన సమావేశమవ్వనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు నిజామాబాద్ రూరల్ గిరిరాజ్ కాలేజ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న సభకు ఆయన హాజరవుతారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు సంగారెడ్డికి వెళ్తారు. అక్కడ నిర్వహించనున్న సభలో నడ్డా పాల్గొంటారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి టీడీపీ మద్దతు

- చౌటుప్పల్ టీడీపీ ఆఫీస్‌కు రాజగోపాల్‌రెడ్డి
- టీడీపీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్యతో భేటీ



**మునుగోడు, విశాల భారతి:**
మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి టీడీపీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మునుగోడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ అధ్యక్షతన చౌటుప్పల్ లోని టీడీపీ ఆఫీస్‌లో జరిగిన మీటింగ్‌లో రాజగోపాల్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్‌లోని టీడీపీ కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి టీడీపీ క్యాడర్ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌మాట్లాడుతూ.. పార్టీలకంటే మనిషి వ్యక్తిత్వం ముఖ్యమని రాజగోపాల్ రెడ్డి కి మద్దతిస్తున్నామని రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మాకు ప్రాతినిధ్యం కల్పించాలని రిక్వెస్ట్ చేశారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం తన రాజీనామాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పోరాడుతున్నాడని కొనియాడారు... రాజగోపాల్ రెడ్డి వ్యక్తిత్వం చూసి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని పిలుపునిచ్చారు టిడిపి శ్రేణులు...
ప్రతి ఎన్నికలో నా మీద అభిమానంతో వ్యక్తిగతంగా నాకు సహకరించారు... టీడీపీ తరపున మద్దతు ప్రకటిస్తున్నందుకు పేరుపేరునా అందరికీ ధన్యవాదాలు.. మీ రాజకీయ భవిష్యత్తు మీరు కోరుకునే గౌరవం తప్పకుండా ఉంటుంది..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందరికీ ఫలాలు వందేలా చూస్తా..ఈ ప్రాంతం అభివృద్ధి చేసే పోరాటంలో మీ సహకారం గొప్పది.. పార్టీలకు అతీతంగా అందరిని మంచిగా చూసుకుంటా... మొదట మానవ సంబంధాలే ఆ తర్వాతే పార్టీలు. వివిధ పార్టీలలో ఉన్న నా సపోర్టు 100శాతం మీకు ఉంటుంది..

**రాజన్న వైపే పార్టీల అడుగులు ప్రజల అడుగులు..**
పార్టీలకతీతంగా రాజగోపాల్ రెడ్డి వ్యక్తిత్వం వైపే చూస్తున్నారు మునుగోడు నియోజకవర్గ ప్రజలు. పార్టీలనేవి చూడకుండా మానవత్వానికి పెద్ద పీట వేస్తారని రాజన్న అడుగుజాడల్లో నడవడానికి వస్తున్నారు.. క్రమక్రమంగా వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి అడుగులేస్తున్నారు మునుగోడు నియోజకవర్గంలోని ప్రజానీకం...

**‘చౌటుప్పల్’ లో బీఆర్ఎస్ కు భారీ షాక్...**
చౌటుప్పల్ మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ డిసిసిబి డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ తో పాటు మైనార్టీ నాయకులు మహిళలు కలిసి సుమారు 70 మంది వరకు ఈరోజు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.. పార్టీలకంటే ముఖ్యం మనిషి వ్యక్తిత్వం అని నమ్మి రాజగోపాల్ రెడ్డి వెంట నడవడానికి క్యూ కడుతున్నారు... టీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రాజ్ గోపాల్ రెడ్డి.

**ప్రచారంలో దూసుకుపోతున్న కోమటిరెడ్డి లక్ష్మి**
మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పలు వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి.. గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడతున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు... తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత రెండు సార్లు టిఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని... టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు పేదలకు ఇల్లులు లేవు కొత్త రేషన్ కార్డులు లేవన్నారు... ఈసారి చేతి గుర్తుపైన ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించాలని కోరారు..ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి చూడండని కాంగ్రెస్కు ఓటు వేస్తే కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. మార్పు తెచ్చుకోవాలని మార్పు మన చేతిలోనే ఉందని ఆ మార్పు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రేవెల్లిలో జోరుగా చేరికలుమునోగుడ నిఓయజవర్గంల బట్టు జగన్ యాదవ్ గారి ఆధ్వర్యంలో నాంపల్లి మండలం రేవల్లి లో మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గెలుపు కొరకు ఆరు గ్యారెంటీలతో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండేటి వెంకటయ్య బట్టు శీను వంగూరు చంద్రయ్య చంద్రమౌళి గోసుల శీను మేకల కొండలు, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ ఆఫీసర్ పై అక్బరుద్దీన్ జులుం!

- ఓవైసీ సోదరులు నిస్సిగ్గుగ్గా మాట్లాడుతున్నరు..
- ఎంపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఫైర్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** విధుల్లో ఉన్న పోలీస్ అధికారిపై అక్బరుద్దీన్ ఓవైసీ దురుసుగా ప్రవర్తించారని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శలు చేశారు. సోమాజిగూడలోని బీజేపీ మీడియా సెంటర్ లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓవైసీ సోదరులు నిస్సిగ్గుగ్గా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దారుసలాం నుంచి అనుమతి పొందితే తప్ప పాతబస్తీలో తిరిగే పరిస్థితి లేదని ఫైరయ్యారు. ఎవరు పాతబస్తీకి వెళ్లినా భౌతిక దాడులు చేస్తున్నారని లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ లో పాత బస్తీ లేదా అని, చట్టాలు వారికి వర్తించవా అని విరుచుకుపడ్డారు. ఓవైసీపై వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# కమలం విజయం ప్రజల విజయం

**- బీజెపి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** కమలం పువ్వుకు ఓటువేసి గెలిపిస్తే అది తన గెలుపు కాదని, ప్రజల గెలుపు అని బీజెపి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ అన్నారు. బుధవారం మందమర్రిలో బిజెపికి మద్దతుగా నిలిచిన జనసేన సైనికుల ఆధ్వర్యంలో 500 వందల బైకులతో నిర్వహించిన ర్యాలీలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ముప్పై సంవత్సరాలుగా ఇక్కడి సంపదను దోసుకొని ఇతర రాష్ట్రాల్లో వేరే దేశాల్లో వివేక్ కంపెనీలు నెలకొల్పారని, ఇప్పటి వరకు చెన్నూర్ నియోజకవర్గంలో ఏ ఒక్కరికీనీ తమ కంపెనీలో ఎందుకు ఉపాధి కల్పించలేదని ప్రశ్నించారు. ఓట్ల కోసం ఎవరు ఎంత ఇచ్చినా తీసుకోండని, కాని ఓటు మాత్రం కమలం పువ్వు పైన ఓటువేసి గెలిపించాలని దుర్గం అశోక్ కోరారు.



# కేసీఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష

**మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు**

**మంచిర్యాల, విశాల భారతి :** మంచిర్యాల నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా లక్షెట్టిపేట మండలంలోని సూరారం, పాత కొమ్ముగూడెం, కొత్త కొమ్ముగూడెం, దౌడపల్లి గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాభివృద్ధిని, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం, మంచిర్యాల నియోజకవర్గం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందాలన్నా కెసిఆర్ సీఎం పీఠం ఎక్కాలని తెలియజేశారు. మోసపూరిత మాటలు నమ్మకుండా కాంగ్రెస్,బిజెపి బూటకపు రాజకీయాలను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు. గతంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రానికి, మంచిర్యాల జిల్లాకి చేసిందేమీ లేదని ఇది ప్రజలందరూ గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక వ్యక్తి కేసీఆర్ అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ లో చేరిన నాయకులు

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండలంలోని వెలిమినేడు, గుండ్రాంపల్లి గ్రామాలకు చెందిన సుమారు 300 మంది యువజన కాంగ్రెస్, వివిధ పార్టీల కి చెందిన నాయకులు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అభివృద్ధి చూసి వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరుతున్నారని అందరికీ పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి మానిఫెస్టో లో ప్రకటించిన పథకాలను గూర్చి ప్రజలకి వివరించి కారు గుర్తుకు ఓటు వేసేలా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రంపల్లి సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్య, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, వెలిమినేడు ఉపసర్పంచ్ మహంకాళి మచ్చేందర్, వెలిమినేడు, గుండ్రాంపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరూరి శ్రీశైలం, మారగోని శివశంకర్ గౌడ్, నాయకులు రాచకొండ కృష్ణయ్య యాకారి నరేందర్, నమ్ముల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ కుటుంబ పాలన నుంచి విముక్తి కావాలి

- తెలంగాణ గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు
- హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ వెల్లడి





**సైదాపూర్, విశాల భారతి:** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని, భారీ మెజార్టీతో గెలిపించి కేసిఆర్‌కు, బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. బుధవారం వెన్నంపల్లి, లక్ష్మన్నపల్లి, ఆరేపల్లి, సోమారం, ఎక్లాస్ పూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ విఫలమైందన్నారు. అభివృద్ధి చేశామని గొప్పగా ప్రచారం చేస్తున్నారని, వాటిని ప్రజలు నిలదీయాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులు ప్రజలలోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకుంటున్న బిఆర్ఎస్ ను బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్, జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, ఎంపీటీసీ చాంద్ పాషా, వెన్నంపల్లి సింగల్ విండో మాజీ అధ్యక్షులు సారాబుడ్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మొలుగురి కొమురయ్య, సింగల్ విండో డైరెక్టర్ గడ్డం అబ్బయ్య, ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు

# శాలిగౌరారం మండల ప్రజలంతా ఉద్యమకారుడుని ఆదరించండి

- ఉద్యమకారుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది
- అభివృద్ధి చేస్తాను అసెంబ్లీకి పంపించండి
- మండల ప్రజలు 10000 మెజార్టీని ఇవ్వాలి
- తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు



**విశాలభారతి శాలిగౌరారం:** తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు బుధవారం శాలిగౌరారం మండల పరిధిలోని ఇటుకులపాడు, మాదారం, వంగమర్తి, చిత్తలూరు ,తుడిమిడి గురజాల, రామగిరి, లింగోటం, అంబ ర్పెట, గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన పేద కుటుంబానికి చెందిన మందుల సామేలుకు టికెట్టు ఇచ్చిందని తెలంగాణ ఉద్యమ కారుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి గౌరవ వచ్చింద న్నారు. ఇటుకులపాడు ఊరికి వెళ్లేందుకు రహదారి వేయకుండా ఇసుకను బుక్కి ఇసుకను అమ్ముకొని గత రెండు పర్యాయాలుగా బిఆర్ఎస్ అభ్యర్థి చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు ఎమ్మెల్యేగా గెలిపించిన మూడు నెలల్లో వేస్తానని ఈ ప్రాంత బిడ్డగా గ్రామాలలోని ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని ఈ ప్రాంత ప్రజలకు ఏ ఆపద వచ్చినా నిత్యం అందుబాటులో ఉంటూ కూతబెట్టు దూరంలోనే ధర్మారంలో ఉంటూ ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ లతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 కే గ్యాస్ సిలిండర్,మహిళలకు 2500 , పెన్షన్ 4000 తో పాటు అనేక సంక్షేమ పథకాలను నిరుద్యోగ సమస్యను జాబ్ క్యాలెండర్ ను అమలు చేస్తుందని స్థానిక బిడ్డగా ఉద్యమకారుడుగా అందులో సామేలు చేయి గుర్తుపై ఓటు వేయాలని వివిధ గ్రామాల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల ఎన్నికల చైర్మన్ అన్నెబొయిన బోయిన సుధాకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమరం రెడ్డి, ఇటుకులపాడు సర్పంచ్ అల్లి సైదులు, మాదారం ఎంపీటీసీ నోముల జనార్దన్ యాదవ్, మాజీ జెడ్పిటిసి నోముల వెంకన్న యాదవ్, గోదాల నరేందర్ రెడ్డి చాడ సురేష్ రెడ్డి, వేముల గోపీనాథ్, బెల్లి వీరభద్రం,పాదూరి శంకర్ రెడ్డి, సకినాల రవి,ఎర్ర చైతన్య, బండపల్లి కొమురయ్య మాదగాని అంజయ్య మారం వేణుగోపాల్ రెడ్డి ఎంపీటీసీ నక్క మల్లేష్ ,గూని వెంకటయ్య, చింత ధనంజయ ,లింగయ్య, దండ అశోక్ రెడ్డి, వేముల శ్రీకాంత్ కట్లకుంట్ల రమేష్ ,రంగు బిక్షం, కుర్ర లింగయ్య, సిరపంగి పరమేష్, వివిధ గ్రామాల ముఖ్య కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పినపాక గడ్డ పై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

- ఐక్యమత్యంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ని గేపించాలి
- మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**కరకగూడెం విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన బుధ వారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ పినపాక నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి ,గిరిజన సంఘం రాష్ట్ర ఉపాఅధ్యక్షులు సోదెం కుటుంబరావు ,టిడిపి పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు వట్టం నారాయణ దొర , టిఎన్టియుసి అధ్యక్షులు పోటు రంగారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గతంలో లాగానే పినపాక నియోజకవర్గ గడ్డమీద ఎగిరే జెండా కాంగ్రెస్ పార్టీ జెండా నేనని తెలిపారు.కాంగ్రెస్ ఓట్ల తో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే, తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్ది నట్టు కాంగ్రెస్ పార్టీని ప్రజలను మోసం చేశారని దీనిని నియోజకవర్గ ప్రజలు ఎంత మాత్రం మరచిపోరని దీనికి సమాధానం వచ్చే ఎన్నికల్లో చూపిస్తారని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల గుండెల్లో భయం పట్టుకుంది ని అక్రమంగా సంపాదించిన డబ్బుతో నాయకుల్ని కొనుకుంటున్నారని,బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసపూరిత హామీలతో ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నరని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ పాలనతో అప్పుల పాలయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కాం, లీక్ ల స్కామ్ తో రాష్ట్ర ప్రతిష్టను భ్రష్టు పట్టించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్నిదే అని ఏద్దేవ చేశారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించారని అన్నారు. పినపాక నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్, సిపిఐ, టిడిపి, వైయస్సార్టీపీ, టీజేఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.



# హాకీ పోటీలకు ఎంపికైన గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల

**చిట్యాల విశాలభారతి:** చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 20 సోమవారం రోజున స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన హాకీ జట్ల ఎంపికలో చిట్యాల పట్టణానికి చెందిన గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇందులో భాగంగా అండర్ 17 కె అఖిల్ నందన్, పి అశ్విత, అండర్ 14 విభాగంలో కే నరేన్ కుమార్, ఎస్ యశ్వంత్ అండర్ 14 బాలికల విభాగంలో ఎస్ కే అయేషా, జే రమ్య హాకీ ఆటలు ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక శారీరక ఆరోగ్యం మెరుగవుతుందనీ భవిష్యత్తులో క్రీడల పట్ల ఉన్నత ఉద్యోగాలు మంచి అవకాశాలువ్సాధించుకో వచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోలా గోవర్ధన్, పీఈటి గంగపురం రాము, ఉపాధ్యాయులు హాకీ జట్టుకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.



# అమరవీరుల ఆశయ సాధనలో యువత ముందుండాలి

- కాసాని కిషోర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

**నడిగూడెం విశాలభారతి:** fఅమరవీరుల ఆశయ సాధనలో యువత ముందుండాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ అన్నారు.మండల కేంద్రం లోని సుందరయ్య భవన్ లో తాడవాయి సింగిల్ విండో మాజీ చైర్మన్ సిపిఎం డివిజన్ నాయకులు కామ్రేడ్ బొంత శ్రీనివాస్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరసింహులగూడెం గ్రామ అభివృద్ధికి పేదలకు దళిత బహుజనులకు అండగా ఉంటూ సిపిఎం పార్టీ నాయకునిగా డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకునిగా యువతకు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య, కోరుట్ల బ్రహ్మయ్య, కాసాని వినోద్, కామల్ల ప్రవీణ్, సైదులు, రామయ్య తదిరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి బిఆర్ఎస్ ప్రచారం

**నూతనకల్ విశాల భారతి:**చిల్పకుంట్ల గ్రామ పంచాయితీ ]తుంగతుర్తి శాసన సభ్యులు డా. గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం చిల్పకుంట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో గాదరి కిషోర్ కుమార్ కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మేజారిటితో గెలిపించాలని గ్రామ సర్పంచ్ కొంపెల్లి రామిరెడ్డి కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూతనకల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్, అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్. కార్యదర్శి బత్తుల సురేష్ . బత్తుల గురవయ్య, కొనతం కృష్ణారెడ్డి, బత్తుల గాంధీ ,పంతం కృష్ణయ్య ,బత్తుల హరికృష్ణ ,పోలేపాక ప్రవీణ ,బత్తుల శ్రీనాథ్, బత్తుల రామచంద్రు ,గంట పర్షయ్య, బత్తుల బాల మైసయ్య తదితరులు పాల్గొన్నారు

# దళిత బంధు పేరుతో దగా చేసినోళ్లకు మళ్లీ ఓట్లా?

- దళిత బంధు పేరు చెప్పి ఎర్రబెల్లి మోసం
- ఏడాదిన్నర కిందటే లబ్దిదారుల లిస్ట్ ఫైనల్
- ఇదిగో అదిగో అంటూ కావాలనే కాలయాపన
- వాళ్లలో వాళ్లు తన్నుకుంటారంటూ మంత్రి అవమానం
- ఎర్రబెల్లి తీరుపై పాలకుర్తి నియోజకవర్గ దళితుల ఆగ్రహం



**పాలకుర్తి విశాల భారతి:** దళిత బంధు పేరు చెప్పి మంత్రి దయాకర్ రావు తమను తీవ్రంగా మోసం చేశారని పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన దళితులు ఆరోపిస్తున్నారు. రెండో విడతలో భాగంగా పాలకుర్తిలో దళిత బంధు ఇస్తామంటూ మంత్రి ప్రకటించారని, ఈ క్రమంలోనే నియోజకవర్గంలోని కిష్టాపురం, తీగారం గ్రామాల్లో కొంతమందికి ఇప్పించారని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మిగతా వాళ్లకు కూడా ఇస్తామంటూ మంత్రి ప్రతి గ్రామంలో లబ్దిదారుల లిస్ట్ రెడీ చేయించారని అంటున్నారు. ఏడాదిన్నర కిందటే ఈ లిస్టులను రెడీ చేశారని ఎన్నికల్లోపు లిస్టులో ఉన్నవాళ్లందరికీ దళిత బంధు వస్తుందంటూ మంత్రి చెప్పారని అంటున్నారు. కానీ మంత్రి మాట తప్పారని అంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఇదిగో అదిగో అంటూ తమను ఊహల పల్లకిలో ఊరేగించి ఇప్పుడేమో తనను గెలిపిస్తే ఆరు నెలల్లో ప్రతి ఒక్కరికీ దళిత బంధు ఇప్పిస్తా అంటూ మాయమాటలు చెబుతున్నారని దళితులు మండి పడుతున్నారు. దళిత బంధు దేవుడెరుగు కనీసం దళితులు అంటే మంత్రి ఎర్రబెల్లికి ఏమాత్రం గౌరవం లేదని వారు ఆరోపిస్తున్నారు. "దళిత బంధు ఇస్తామని చెప్పండి.. ఈ లోగా ఎన్నికల నోటిఫికేషన్ వస్తుంది.. వాళ్లలో వాళ్లే కొట్టుకొని చస్తారు" అంటూ మంత్రి తమను ఘోరంగా అవమానించారని దళితులు ఫైర్ అవుతున్నారు. దళిత బంధు పేరు చెప్పి సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తే.. వచ్చే వచ్చే అంటూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తమను తీవ్రంగా మోసం చేశారని దళితులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. గతంలో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి తమను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తీశారని ఆరోపిస్తున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దళితుల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తప్ప తమ బతుకులు బాగుపడయని, అందుకే తాము ఈసారి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు పాలకుర్తి నియోజకవర్గంలోని దళితులు కుండబద్దలు కొట్టినట్లు చెబుతున్నారు.




# ప్రశ్నించే గొంతును అసెంబ్లీకి పంపండి

- సిపిఎం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు

**మోతె విశాల భారతి:** ప్రజా సమస్యలపై గుంతెత్తి పోరాడే సిపిఎం అభ్యర్థి అయిన తనను గెలిపించాలని సిపిఎం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని సిరికొండ, లాల్ తండా, బిక్య తండా, పెద్దరాజు తండా, రాఘవపురం ఎక్స్ రోడ్, మోతే గ్రామాలలోఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. ప్రశ్నించే గొంతులు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కమ్యూనిస్టులు గెలిస్తే అసెంబ్లీలోకార్మికుల,కర్షకుల,బడుగు, బలహీన వర్గాల, దళిత గిరిజన మైనార్టీ ప్రజల సమస్యలపై గలం మెత్తుతారన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నఅన్నిటికి పేదల జీవితాల్లో మార్పు రావడం లేదన్నారు. దానికి ప్రధాన కారణంప్రజలు కమ్యూనిస్టు పార్టీలుఎన్నుకోకపోవడం మూలంగా పేదల బ్రతుకులు మారట్లేదు అన్నారు. పేదల బతుకులు మారాలంటేసిపిఎం అభ్యర్థి అయిన తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు రాగానేకాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలుఓట్ల కోసం అబద్ధాలు ప్రచారం చేస్తూ కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారని అన్నారు.ఎన్నికల్లో బూర్జువ, భూస్వామ్య పార్టీలను ఓడించాలని కోరారు. అవకాశ వాద విధానాలకు పాల్పడుతున్న పార్టీలను ఓడించి నిరంతరం ప్రజా సమస్య పరిష్కారం కోసం పోరాటాల నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేడ్చల్ జిల్లానాయకులు కీలు కానీ లక్ష్మణ్, సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, గుంట గాని ఏసు, కిన్నెర పోతయ్య, నాగంమల్లయ్య, చర్లపల్లి మల్లయ్య, నాయకులు జంపాల స్వరాజ్యం, ఎడమ పద్మ, అండెం వెంకటమ్మ, జిల్లా పల్లి రాజు, కాంపాటి గురవయ్య, బోడ పట్ల హుస్సేన్, ఎస్ డి వజిత్ అలీ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ లింగయ్య సేవలు మరువలేనివి

**చిట్యాల విశాలభారతి:** సిపియం చిట్యాల మండల నాయకులు, రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ )నాయకులు మద్ది లింగయ్య మరణం కార్మికులకు, కూలీలకు తీరని లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల లో బుధవారం నాడు స్థానిక సిపిఎం మండల కార్యాలయం వద్ద జరిగిన కా.మద్ది లింగయ్య వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడాతూ లింగయ్య కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా, నాయకుడిగా చేసిన సేవలు మరువలేనివని కార్మికుల సమస్యల పరిష్కారానికి నిత్యం ప్రజల్లో ఉంటూ పోరాటం చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను,మండల పార్టీ నాయకులు శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా, అక్కెనపల్లి నాగయ్య, మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి లు ఏళ్ల మారయ్య,కడగంచి నర్సింహా, వివిధ ప్రజా సంఘాల నాయకులు అవిశెట్టి నర్సింహా, చంద్రమౌళి, మద్ది మదు,బద్దుల మమత, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మట్టిపల్లి సైదులు.పర్యటన జయప్రదం చేయండి

- బెల్లంకొండ సత్యనారాయణ
- సిపిఎం మండల కార్యదర్శి

**నడిగూడెం విశాలభారతి:**మండలంలో ఈ నెల 23వ తేదీన కోదాడ నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి కామ్రేడ్ మట్టిపల్లి సైదులు పర్యటనని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలో కేశవాపురం, కరివిరాల, రామచంద్రపురం, నారాయణపురం,సిరిపురం, వల్లాపురం, రత్నవరం, తెల్లబెల్లి, ఈకే పేట, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, గ్రామాలలోప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల పక్షాన పోరాటం చేసే సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపైల్లు సైదులు ను గెలిపించాలని కోరారు.ఎన్నికలు ఉన్నా లేకున్నా ప్రజల మధ్య నుండి పనిచేసే ఎర్రజెండా గుర్తు అయిన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటూ వేయాలని ఆయన ఉద్యోగస్తులను,కార్మికులు, కర్షకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, ఎస్కే మస్తాన్, కేశగాని భద్రయ్య,వేముల రాములు, ఎస్కే సైదా హుస్సేన్,పీ హనీఫ్,పసుపులేటి నాగమణి, జంపాల భద్రమ్మ, పసుపులేటి వెంకటేశ్వర్లు, కీలు గాని సత్యనారాయణ, వీరబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య హక్కులకై పోరాడే శక్తులను గెలిపించండి.

- సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డి

**అశ్వాపురం విశాల భారతి:** మతోన్మాద, ఫాసిస్టు బీజేపీని దాని జతగా నడుస్తున్న బి ఆర్ ఎస్, ఎంఐఎంలను ఓడించాలని, ప్రజాస్వామిక హక్కులపై నిలబడాలని, ఫాసిస్టు వ్యతిరేక శక్తులను గెలిపించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం అశ్వాపురం మండలంలోని వివిధ గ్రామాలలో గ్రూప్ మీటింగ్స్ కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు కొనసాగిస్తూ, ప్రజా సమస్యలపై పోరాడే వారిపై, ప్రశ్నించిన వారిపై ఊపా, రాజ ద్రోహం లాంటి నిర్బంధ చట్టాలు ప్రయోగిస్తూ, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నాయన్నారు. ప్రజాస్వామిక హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ప్రజావ్యతిరేక, ఫాసిస్ట్ విధానాలు అనుసరిస్తున్న బీజేపీని, దాని జతగా నడుస్తున్న బి ఆర్ ఎస్, ఎంఐఎంలను ఓడించాలని, ప్రజాస్వామిక హక్కులకై నిలబడాలని, ఫాసిస్టు వ్యతిరేక శక్తులను గెలిపించాలని ప్రజలను కోరారు.

# వెంకేపల్లిలో బిఅర్ఏస్ కి భారీ షాక్

- కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఉప సర్పంచ్ సైరెడ్డి సుధీర్ రెడ్డి వార్డు మెంబర్లు,నాయకులు

**నూతనకల్ విశాల భారతి:**మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామబిఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ ఉప సర్పంచ్ సైరెడ్డి సుధీర్ రెడ్డి,8వ వార్డు మెంబర్ దూదిగామ్ సుశీల అంజయ్య,తొమ్మిదో వార్డు మెంబర్ గంగాధరి మహేశ్వరి సురేష్ ,బిజెపి నుండి బత్తుల శ్రీశైలం గౌడ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దామెర్ల సైదులు ,పాల్వాయి శ్రీనివాస్ ,బాతుక పాపయ్య,వీరితోపాటు సుమారుగా 20 కుటుంబాలను నూతనకల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు తోణుకునూరు సైదులు గౌడ్,వెంకేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కుంట చంద్ర రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు,వెంకెపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

**పాలకుర్తి విశాల భారతి:** పాలకుర్తి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతోంది. తాజాగా మల్లంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఉప సర్పంచ్ తంగెళ్లపల్లి యాకయ్య, వాటర్ షెడ్ కమిటీ చైర్మన్, జెడ్పీఎస్ స్కూల్ కమిటీ చైర్మన్ గర్వందుల వీర స్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతం సురేందర్, పుర్మ సోమయ్య, దయ్యాల దేవేందర్, దయ్యాల సుధాకర్, యూత్ నాయకులు సందీప్, కోరుకొప్పుల అశోక్ తదితరులకు ఝాన్సీరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతం వెంకన్న, దేవరాయ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యం
- బీఆర్ ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు



**విశాల భారతి మిర్యాలగూడ :** బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని మిర్యాలగూడ బీఆర్ ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్, నందిపాడు, ఇస్లాంపుర, సీతారాంపురం, అహ్మద్ పుర ఏరియాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మిర్యాలగూడ, దామరచర్ల మండలంలోని తుంగపాడు, కొత్తపేట తండా, టౌన్ లోని ప్రకాశ్ నగర్, 29వ వార్డు బంగారు గడ్డ నుంచి కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం పార్టీ లకు కు చెందిన పలువురు బీఆర్ఎస్ లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో... మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధికి వందల కోట్ల ఫండ్స్ తెచ్చి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల సంక్షేమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనకు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు తనను అత్యధిక మెజార్టీతో అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, రాష్ట్ర నాయకులు అమరేందర్ రెడ్డి, పెద్ద శ్రీనివాస్ గౌడ్, ఐల వెంకన్న, కోల నాగరాజు తదితరులున్నారు.



## గడప గడపకు ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే దివాకర్ రావు

**మంచిర్యాల్, విశాల భారతి:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల నియోజకవర్గం, హాజీపూర్ మండలం లోని గుడిపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాభివృద్ధిని అలాగే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి నవంబర్ 30వ తేదిన జరిగే ఎన్నికల్లో కారు గుర్తును ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రజలను కోరారు.



## కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండి

**రామన్నపేట విశాల భారతి:** ప్రజల్లోకి విస్తృతంగా దూసుకెళ్తున్న బిజెపి అభ్యర్థి ప్రచారం బుధవారం రోజున రామన్నపేట మండల కేంద్రంలో నకిరేకల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నకిరేకంటి మొగులయ్య ప్రచారం చేశారు గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న మొగులయ్య మండల కూడలిలో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం రావాలి అని, అందుకు పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని, బిజేపి ప్రవేశ పెట్టిన వివిధ పథకాల గురించి వివరించారు. ఈసారి తనకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజ్, నిరుద్యోగుల సమస్య తీర్చడం కోసం పరిశ్రమల ఏర్పాటు మరియు పెండింగ్లో నిలిచిపోయిన కాలువల మరమత్తుల పనులను పూర్తి చేస్తా అని చెప్పుకొచ్చారు.



## ఆత్మ బలిదానాల వల్లే తెలంగాణ

- నయవంచక పాలనకు బుద్ధి చెప్పాలి
- టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**తొర్రూరువిశాల భారతి:** ప్రజల ఉమ్మడి పోరాటం, ఆత్మ బలిదానాల వల్లే తెలంగాణ ఏర్పడిందని టీజేఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. తెలంగాణ పీపుల్స్ జేఏసీ, తెలంగాణ సమాఖ్య, జాగో తెలంగాణ, భారత్ బచావో సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వెలికట్ట శివారు రామా ఉపేందర్ గార్డెన్ లో పదేళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు అనే అంశంపై చైతన్య సదస్సు నిర్వహించారు. తెలంగాణ పీపుల్స్ జేఏసీ కో కన్వీనర్ కరుణాకర్ దేశాయి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో కోదండరాం కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేదన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కుప్పకూల్చి తెలంగాణను కుటుంబ జాగీరుగా మార్చారని విమర్శించారు. కమీషన్ల కక్కుర్తితో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు రీ డిజైన్ చేశారని, మూడేళ్లు పూర్తి కాకముందే మేడిగడ్డ కుంగిపోవడం కేసీఆర్ దోపిడీకి నిదర్శనమన్నారు. ఒకే కుటుంబం అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకుందని, కాళేశ్వరం ద్వారా జేబులు నింపుకున్నారన్నారు. మీ దృష్టి ఇసుక దందాలు, కాంట్రాక్టుల మీద ఉంది కానీ ప్రజా సంక్షేమం మీద లేదని, సర్కారు నడిపే పద్ధతి ఇది కాదని.. మంది సొమ్ము తినడం మంచిది కాదని చెప్పినందుకే నాతో కేసీఆర్ గొడవ పెట్టుకున్నారని తెలిపారు. కేసీఆర్ చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెస్తే.. చనిపోయిన వారి త్యాగాలకు ఎలా విలువ కట్టాలని అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున తీర్పు చెప్పే అవకాశం కామారెడ్డి ప్రజలకు దక్కిందని, ఆ స్థానంలో కేసీఆర్ ఓడిపోవడం ఖాయమన్నారు. మేడిగడ్డ కూలినట్లు కేసీఆర్ సర్కారును కూల్చాలన్నారు. ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి టీజేఎస్ మద్దతు తెలుపుతుందన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలనలో మార్పు కోసం ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలన్నారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్వి రెడ్డిని మద్దతు తెలపాలని కోరారు. ఈ సదస్సులో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది పి .నిరూప్, ప్రొఫెసర్ వెంకటనారాయణ , స్కై బాబా, మైస శ్రీనివాస్, అంబటి నాగయ్య, సతీష్ గౌడ్, చిట్యాల రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ 50 ఏళ్లు వెనక్కి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- 24 గంటల కరెంటు కావాలా? 3 గంటల కరెంటు కావాలా?



**కోదాడవిశాల భారతి:** కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అధికారం ఇస్తే 55 ఏళ్లు రాష్ట్రాన్ని చావగొట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కోదాడ పట్టణంలో నిర్వహించిన కేటీఆర్ రోడ్ షోలో మాట్లాడుతూ ఆ పార్టీకి మరోసారి అవకాశమిస్తే మళ్లీ 50 ఏళ్లు వెనక్కిపోతామని హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో ప్రజలెవరూ ఆగం కావొద్దని అందరం ఒక్కటై కాంగ్రెస్ గద్దల నుంచి తెలంగాణను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధితో పాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరోసారి కేసీఆర్ ని గెలిపించాలని ఓటర్లకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు కోదాడ ఎలా ఉండే ఇప్పుడు కోదాడ ఎలా ఉంది అని ఆలోచన చేయండని కోరారు. 24 గంటల కరెంటు కావాలా? 3 గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ పాలన కావాలా? అని ప్రశ్నించారు. ఎలక్షన్ రాగానే వాళ్ళు వీళ్ళు చెప్పేది నమ్మొద్దు, మస్ఫూర్తిగా ఆలోచన చేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ కి ఓటు వేయండని అభ్యర్థించారు. టీపీసీసీ అధ్యక్షుడు మూడు గంటలు పొలాలకు కరెంట్ చాలని చెబుతున్నాడని మరి మూడు గంటలు కరెంట్ సరిపోతుందో లేదో చెప్పాల్సింది ప్రజలేనన్నారు. కరెంటు కావాలో.. కాంగ్రెస్ కావాలో తేల్చుకోవాలన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పింఛన్‌ను రూ.5 వేలకు పెంచుతామన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.3 వేలు అందించనున్నట్లు తెలిపారు. కోదాడలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపిస్తే ఆయన అభ్యర్థించినటువంటి కోదాడ పట్టణంలోని రెండు పెద్ద చెరువులను మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామన్నారు. రెండు రాజధానుల మధ్యలో ఉన్న కోదాడలో హైటెక్ బస్టాండ్ ఏర్పాటు చేస్తామన్నారు. కోదాడలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్, నర్సింగ్ కాలేజీలో ఏర్పాటు చేస్తాం, కోదాడ పట్టణ అభివృద్ధికి వంద కోట్ల రూపాయల కేటాయిస్తామని హామీ ఇచ్చారు. స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, బీఆర్ఎస్ మాజీ ఇంచార్జి శశిధర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష, కౌన్సిలర్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై పోరాటమే కమ్యూనిస్టుల లక్ష్యం

- మాజీ ఎమ్మెల్సీ సీతారాములు
- 19 స్థానాల్లో సిపిఎం పోటీ
- చట్టసభల్లో కమ్యూనిస్టు సభ్యులు ఉండాలి
- 100స్థానాల్లో బిజెపి ని వ్యతిరేకించే అభ్యర్థులకు మద్దతు

**చిట్యాల విశాలభారతి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండడం అవసరమని మాజీ ఎమ్మెల్సీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం చిట్యాల పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీతారాములు మాట్లాడుతూ రాజకీయ సైద్ధాంతిక విలువలతో కూడిన పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. ప్రస్తుత ప్రధాన పార్టీలు రాజకీయ వ్యవస్థని భ్రష్టు పట్టిస్తున్నాయని ధన ప్రభావం తో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తు ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.నేటి సమాజంలో రాజకీయ నాయకులు విలువలు మరిచి స్వార్థం కోసం పార్టీ ఫిరాయింపులు చేస్తున్నారని ఆరోపించారు. సీపీఎం పార్టీ నుండి నర్రా రాఘవరెడ్డి ఆరు పర్యాయాలు నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా గెలిచారని ఆయన అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడిన రోజంటూ లేదని కొనియాడారు. కానీ గత పది సంవత్సరాల నుండి చూస్తే అసెంబ్లీ సమావేశాల్లో ఒకరిపై ఒకరు ఎమ్మెల్యేలు మంత్రులు వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు తప్ప ప్రజా సమస్యలపై మాట్లాడిన సందర్భాలు లేవని ఆరోపించారు. కమ్యూనిస్టులు రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయానికి 9 గం ల ఉచిత కరెంట్ అందించారాన్నారు. ముదిగొండ లో పేదలకి ఇండ్ల గూర్చి చేసిన పోరాటం చరిత్రలో నిలిచిందని దాని ఫలితమే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్లని అన్నారు. సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ పోటీలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ నల్లగొండ జిల్లా బహిరంగ సభల్లో కమ్యూనిస్టులు పోటీలో లేరు కాబట్టి ఓటింగ్ బిఆర్ఎస్ కే పడుతుందనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రూరల్ కమిటీ కార్యదర్శి అరూరి శ్రీనివాసులు, శీలా రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తా

- మిర్యాలగూడను అభివృద్ధికి కేరాఫ్ గా మారుస్తం
- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇచ్చిన హామీల అమలు
- కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ విశాలభారతి:** నియోజకవర్గ ప్రజలకు ఉపాధి కల్పన అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం ఇక్కడ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ముందుకు సాగుతామని మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తగూడెం, హట్య తండా, దుబ్బ తండ, చింతపల్లి, కేశవ్ నగర్, టీక్యా తండా, బల్లు నాయక్ తండా, జప్తీ వీరప్ప గూడెం, కొత్త సామ్య తండా, జటావత్ తండా, ధీరావత్ తండా ఇతర గ్రామాల్లో పర్యటించారు. అదే విధంగా గూడూరు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. మిర్యాలగూడను అభివృద్ధికి కేరాఫ్ గా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇచ్చిన హామీలన్ని అమలు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల, రుణ మాఫీ హామీలను తుంగలో తొక్కిందన్నారు. నిరుద్యోగ భృతి అంశాన్ని అటకెక్కించి ఉద్యోగ నోటిఫికేషన్లను రద్దు పరిచి వారిని వీధిన పడేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎన్నికల వేళ ప్రలోభాలకు గురిచేస్తూ గెలిచిన అనంతరం సమస్యలను పట్టించుకోలేదని.. ఆ పార్టీ నాయకులను సైతం విస్మరించారని ఆరోపించారు. మిర్యాలగూడ అభివృద్ధి చేసేందుకు తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ కర్ణాటక కోలార్ ఎమ్మెల్యే మంజునాథ్, నల్గొండ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు జీసీ చంద్రశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, బాణావత్ శంకర్ నాయక్, కృష్ణ నాయక్, దండ ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థికి రాజకీయ అవగాహన లేదు

- వార్డు దిక్కే చూడలేదు ఎమ్మెల్యేగా గెలిచి ఏం చేస్తడు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మాయమాటలు నమ్మొద్దు
- సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

**మిర్యాలగూడ విశాల భారతి:** కాంగ్రెస్ అభ్యర్థికి పొలిటికల్ నాలెడ్జ్ లేదని ... కేవలం అధికారమే లక్ష్యంగా సేవ ముసుగులో రాజకీయాల్లోకి వచ్చారని సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం వేములపల్లి, బుగ్గబావి గూడెం, ఇసుక బాయి గూడెం, అన్నపురెడ్డిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 10వ వార్డు నుంచి గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి .. ఏనాడు ఆ వార్డు దిక్కే చూడలేదని ఎమ్మెల్యేగా గెలిచి ఏం చేస్తాడని ప్రశ్నించారు. ఆయకట్టు రైతుల సాగు నీటి, విద్యుత్, కార్మిక, ఇతర సమస్యలపై నిరంతరం పోరాటం చేశామన్నారు. మీ ఇంటి బిడ్డగా మీ గడప వద్దకు వచ్చిన తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మాయ మాటలను మోసపోవద్దన్నారు. ప్రజల పక్షాన పోరాడే సీపీఎం పార్టీకి నాయకత్వాన్ని బలపరిచే విధంగా తనను అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు డబ్బి కార్ మల్లేష్, చైతన్య, శశిధర్ రెడ్డి, రెముడాల పరుశ రాములు తదితరులున్నారు.



## 6 గ్యారంటీలతో జోరందుకున్న కాంగ్రెస్ ప్రచారం

**వాజేడు విశాల భారతి:** భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ 6 గ్యారంటీల ప్రచారాన్ని చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రతి ఇంటికి మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల 2500 రూపాయలు వస్తాయని 500 రూపాయలకే గ్యాస్ ప్రతి మహిళకు బస్సు చార్జీ ఫ్రీ తెలంగాణలో ఏ పార్టీ ఈయని విధంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పథకాన్ని ప్రవేశపెట్టింది అని కాంగ్రెస్ కార్యకర్తలు జోరుగా ప్రచారం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొడ్డే శరత్ నల్లగాసి రమేష్ ఎట్టి సుదర్శన్ ఎస్ కె గఫార్ భాను ప్రసాద్ శేఖర్ తోట రంజిత్ యాదవుల శ్రీకాంత్ బుల్లె గోవర్ధన్ మల్లికార్జున్ నరసింహారావు పాల్గొన్నారు.

## యశస్విని రెడ్డి గెలుపుకు మద్దతు పలికిన గౌడ కులస్తులు

**తొర్రూరువిశాల భారతి:** పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపుకు గౌడ కులస్తులు మద్దతు తెలిపారు. తొర్రూరు మండల,పట్టణ గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో సభ్యులందరూ పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఝాన్సీ యశస్విని రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ బుధవారం స్వచ్ఛందంగా నలభై కుటుంబాల సభ్యులందరూ మద్దతు తెలుపుతూ 12వ వార్డు ఇన్చార్జ్ జలగం రామ్మూర్తి గౌడ్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో స్థానిక గౌడ కుల సంఘం పెద్ద గౌడ్ రమేష్ గౌడ్, సారకల గౌడ్ బొమ్మగాని నరసయ్య,యాకయ్య, కుల సంఘం సభ్యులు చీకటి శంకరయ్య,బండి ప్పలయ్య,రావుల రాములు,జలగం ఐలయ్య, కొంపెల్లి భాషయ్య జలగం నారాయణ, వెంకన్న,రమేష్, చిన్న రామచంద్రయ్య, బండి శంకరయ్య,కమలాకర్,లింగన్న, వెంకట వెంకట సోములు సంపత్ ,బొమ్మగాని మహేష్ మనోజ్, సాయి, రాకేష్,నాగన్న, యాకయ్య రాజు,సుధాకర్, పెద్ద వెంకన్న లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మాజీ సర్పంచులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,నాయకులు మునుకుంట్ల నర్సయ్య, మెరుగు మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## రావి ఆకుపై రేవంత్ చిత్రం

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణ ఖేడ్ పట్టణంలో కాంగ్రెస్ విజయబేరి సభా మాజీ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరెడ్డి నిర్వహించిన సభకు వస్తున్న టిపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి రావి ఆకుపై మలిచిన రేవంత్ చిత్రాన్ని యూత్ కాంగ్రెస్ సాయిచరణ్ అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాకేశ్ షేట్కర్, కర్నే శ్రీనివాస్, సాగర్ షేట్కర్ పాల్గోన్నారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో భారీ చేరికలు

- రోజు రోజుకు బలం చేకూరుతున్న కాంగ్రెస్ పార్టీ
- ఉత్తమ్ పద్మావతి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**కోదాడ విశాల భారతి:**కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు చేరికలతో బలం చేకూరుతుందని పూర్వ వైభవాన్ని తీసుకొస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ కోదాడ నియోజకవర్గం వ్యవస్థాపక అధ్యక్షుడు పంది తిరపయ్య, తొగర్రాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ప్రజల ఆదరణ రోజుకి పెరుగుతుందని అన్నారు కోదాడ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అరాచకాలు తట్టుకోలేక ప్రజలు ఆర్తనాధాలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణలో కోదాడలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు. ప్రజలందరికీ అత్యధిక సీట్లు సాధించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు అన్నారు. కోదాడ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కమిషన్లు, ఇసుక మాఫియా, మట్టి మాఫియా, బిల్ట్ షాపుల్లో వసూళ్లు, గంజాయి లాంటి అనేక అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్నారని ప్రజల గురించి పట్టించుకోకుండా సొంత స్వలాభం కోసం మాత్రమే పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలను వర్తింప చేస్తామని వారన్నారు. కోదాడలో ఉత్తం పద్మావతిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## బిజెపి పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు

**ఆర్మూర్, విశాల భారతి:**భారతీయ జనతా పార్టీలోకి ప్రతిరోజు చేరికలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే బుధవారం నందిపేట్ మండలం మాయాపూర్ గ్రామానికి చెందిన పదిమంది యువకులు, నందిపేట్ పట్టణానికి చెందిన ఐదుగురు, మున్నూరు కాపు పంథా నుంచి 200 మంది సభ్యులు బిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి బిజెపిలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి అంకాపూర్ లోని ఆయన నివాసంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సైదాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి

**సైదాపూర్, విశాల భారతి:**కరీంనగర్ కమిషనరేట్ లో గల సైదాపూర్ పోలీస్ స్టేషన్ ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్థుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరగనున్నందున రెట్టించిన ఉత్సాహంతో, పటిష్ట ప్రణాళికతో పనిచేయాలన్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల నియమావాళిని రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ జీవన్ రెడ్డి, హుజురాబాద్ గ్రామీణ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్.హెచ్.ఓ., సబ్ ఇన్స్పెక్టర్ జన్ను ఆరోగ్యం, సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్రం నిధులను కాజేసిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**బాల్కొండ, విశాల భారతి:** కేంద్రం నిధులను కాజేసిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అని నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అర్వింద్ అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మకి మద్దతుగా ఆయన మెండోర మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ మంత్రి ప్రశాంత్ రెడ్డి బట్టాపూర్ క్వారీ తవ్వకానికి 10వేల క్యూబిక్ మీటర్లు అనుమతి తీసుకొని అక్రమంగా 12 లక్షల క్యూబిక్ మీటర్ల మేరా తవ్వకాలు జరిపారని మండి పడ్డారు. సుమారు 250 కోట్లు బట్టాపూర్ అక్రమ క్వారీలో దోచుకున్నాడని ఆరోపించారు. తన తల్లిదండ్రులపై మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఎంపీ అర్వింద్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తన తల్లి చనిపోతే ఆ చావును కూడా ఎన్నికల గురించి పబ్లిసిటీ చేసుకున్న మూర్ఖుడు ప్రశాంత్ రెడ్డి అని విమర్శించారు. ఊసరవెల్లి రంగులు మార్చినట్టు బాల్కొండ కాంగ్రెస్ అభ్యర్థి పార్టీలు మార్చుతాడని విమర్శించారు. బాల్కొండ బిజెపి అభ్యర్థిగా మొట్ట మొదటిసారి మహిళా అభ్యర్థిగా ఏలేటి అన్నపూర్ణమ్మ ముందుకు వస్తున్నారని, నవంబర్ 30న జరిగే ఎన్నికలలో కమలం గుర్తుకు ఓటు వేసి అన్నపూర్ణమ్మను గెలిపించుకుంటే నియోజకవర్గంలో ఇంకా చాలా అభివృద్ధి పనులు చేస్కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, మెండోరా మండలం అధ్యక్షుడు నడిపి సాయన్న, బీజేవైఎం అసెంబ్లీ కోకన్వీనర్ గంగారెడ్డి, సాయి రెడ్డి,ముత్యం,రమేష్,రాజు బీజేపీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

**దొరల పాలన పోవాలి, ఇందిరమ్మ రాజ్యం రావాలి**



**ధర్పల్లి, విశాల భారతి:** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ధర్పల్లి మండల కేంద్రంలో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపతిరెడ్డి ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..
కెసిఆర్ కూతురు కవిత నిజామాబాద్ లో ఎంపీగా ఓడిపోయినందుకు నిజామాబాద్ జిల్లాను అభివృద్ధి చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు ఎవరికీ డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని, ఇంటికో ఉద్యోగం ఇస్తా అని చెప్పిన కేసీఆర్ యువకులకు మొండి చేయి చూపించారని అన్నారు. ఈ దొరల రాజ్యం విముక్తి చెందాలని, దోపిడి రాజ్యాన్ని తరిమికొట్టాలని ఇందిరమ్మ రాజ్యానికి స్వాగతం పలకాలని ఆయన అన్నారు.

**ఎమ్మెల్యే అభ్యర్థి భూపతి రెడ్డి:**
బిఆర్ఎస్ లో తాను ఎమ్మెల్సీగా పనిచేశానని వాళ్ళ విధి, విధానాలు నచ్చక పార్టీకి రాజీనామా చేసి 2018 లో కాంగ్రెస్ పార్టీలో చేరాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలంగాణ సీఎం అయిన తర్వాత తను ఎమ్మెల్యేగా గెలవగానే నిజామాబాద్ రూరల్ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ఆకుల లలిత, తాహెర్ బిన్ హందన్, మానాల మోహన్ రెడ్డి, నగేష్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, ఇమ్మడి గోపి, ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, చిలిమెల నర్సయ్య, గడీల శ్రీరాములు, మనోహర్ రెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, సుభాష్, బొక్కల బాలయ్య కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా స్వామివారి కల్యాణోత్సవం

**భక్తజన సంద్రమైన లింబాద్రి గుట్ట**



**బాల్కొండ, విశాల భారతి:** వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల జయజయ ధ్వానాల మధ్య శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండుగగా సాగింది. నిజామాబాద్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భీమ్‌గల్ మండలంలోని లింబాద్రి గుట్టపై జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం రమణీయంగా జరిగింది. అనంతరం లక్ష్మీదేవిని, నరసీంహుడిని ఎదురెదురుగా కూర్చోబెట్టి ఇద్దరి మధ్య తెర ఉంచి మంగళవాయిద్యాల మోగుచుండుగా తదేవ లగ్నం సుదినం తదేవ అంటూ వివాహ మంగళాష్టకాలు పఠిస్తూ శఠగోపముపై ముత్యాలతో కూడిన తలంబ్రాలను ఉంచారు. ధృవంతే రాజా అనే మంత్రముతో ఆ స్వామి శఠగోపముపై జీలకర్ర బెల్లమును సమర్పించారు. అనంతరం పూల బాసింగాలకు బంగారు బాసింగాలను చేర్చి మంగళవాయిద్యాల సందడి మధ్య స్వామివారికి సమర్పించారు. తర్వాత సంకల్పయుక్తంగా మాంగళ్యపూజ జరిపి భక్త జనుల భక్తి ప్రపత్తుల నడుమ మాంగళ్యంతంతునానేనా అనే మంత్రముతో వేదపండితులు మాంగళ్యధారణగావించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.



## బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు మంత్రి ప్రశాంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

**కర్ణాటక ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్**

**బాల్కొండ, విశాల భారతి:** కాంగ్రెస్ గ్యారెంటీలపై ఇప్పటికైనా మంత్రి ప్రశాంత్ రెడ్డి అసత్య ఆరోపణలు మానుకొని బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కర్ణాటక ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ డిమాండ్ చేశారు. కర్ణాటక ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ మంత్రి వేములకు మంగళవారం కర్ణాటకలో కాంగ్రెస్ అమలు చేస్తున్న గ్యారెంటీలపై బుధవారం వేల్పూర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద చర్చకు రావాలని సవాల్ విసిరారు. అభివృద్ధి పేరు మీద ఓటు అడిగే దమ్ము కేసిఆర్, ప్రశాంత్ రెడ్డిలకు లేదని కర్ణాటక మీద పడి ఏడుస్తున్నారని ఆయన తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ బంపర్ మెజారిటీతో గెలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విలాసాగరం పృథ్వీరాజ్



**చిగురుమామిడి, విశాల భారతి:**జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య, ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీరాముల రమేష్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా చిగురుమామిడి మండల రేకొండ గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు విలాసాగరం పృధ్వీరాజును నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్.హెచ్.ఆర్.సి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాసం సుధాకర్ ప్రకటించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ విధి విధానాలను జిల్లా వ్యాప్తంగా తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షుల మాసం సుధాకర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నియమితులైన విలాసాగరం పృధ్వీరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర జిల్లా నాయకులను కృతజ్ఞతలు తెలిపారు. పృధ్వీరాజ్ నియామకం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## కాంగ్రెస్ రంగుల ప్రపంచాన్ని నమ్మకండి

**కాంగ్రెస్, బీజేపీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో మన స్కీంలు లేవు**



**బాల్కొండ, విశాల భారతి:**కాంగ్రెస్ ఎన్నికల వేళ ప్రజలకు మేనిఫెస్టో రూపంలో చూపుతున్న రంగుల ప్రపంచాన్ని చూసి మోసపోవద్దని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి, బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆయన బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం పడ్గల్ వడ్డెరకాలనీ, మోర్తాడ్ మండలంలోని సంతోష్ నగర్ కాలనీ, ఏర్గట్ల మండలంలోని తోర్తి,కమ్మర్‌పల్లి మండలంలోని ఆర్ఆర్ నగర్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చెప్పిందే చేస్తాడు చేసేదే చెప్తాడన్నారు. కానీ కాంగ్రెస్ మేనిఫెస్టో చూస్తే అలవిమాలిన, తనకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. బీజేపీ కూడా మాయమాటలు చెబుతున్నదన్నారు. ఇక్కడ మేనిఫెస్టో రూపంలో మోసం చేసే ఈ పార్టీలు ముందు వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో వీటిని అమలు చేసి ఆ తరువాత ఇక్కడికి వచ్చి వాటిని చెప్పుకుని ఓట్లు అడుక్కోవాలని మంత్రి సూచించారు. డిసెంబర్ మూడో తారీఖు తరువాత ఎవరు ఆపినా రుణమాఫీ ఆగదని,దానికి తనదీ జిమ్మేదారీ అన్నారు. సీఎంగా కేసీఆర్ వస్తేనే తాగు, సాగునీరు, కరెంటు, పింఛన్లు, సంక్షేమ పథకాలు నిరందిగా అందుతాయన్నారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణకు శ్రీరామ రక్ష అని మంత్రి వేముల స్పష్టం చేశారు.



## అధికారంలోకి రాగానే బెల్ట్ షాప్ లు రద్దు చేస్తాం

**ఒక్కసారి ఆశీర్వదించి గెలిపించండి**


**చిగురుమామిడి, విశాల భారతి:** బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే బెల్ట్ షాపులను రద్దు చేస్తామని హుస్నాబాద్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి హామీ ఇచ్చారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి, ఓగులాపూర్, ముల్కనూర్, పీచుపల్లి, సీతా రాంపూర్, లంబాడి పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పేరుతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీకి రెండుసార్లు అవకాశం ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశం ఇచ్చారు. ఈసారి బిజెపి పార్టీకి అవకాశం ఇవ్వండి అని ప్రజలను కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులు పండించిన పంటలకు మూడు వేల ఒక వంద గిట్టుబాటు ధర కల్పిస్తామని అలాగే ఆడపిల్ల జన్మిస్తే రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేస్తామని వెల్లడించారు. గ్రామాలలో జోరుగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని బిజెపి అధికారంలోకి వస్తే బెల్ట్ షాపులను రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి శ్రీనివాస్, భగవాన్ రెడ్డి, ముద్దు మాణిక్యం ఎంపిటిసి అచ్చ రవీందర్, బిజెపి నాయకులు, వంగర మల్లేశం, పోలోజు సంతోష్, గార్ల దాసు, సతీష్, బూదార్తి మహేందర్, చెప్పాల మురళీకృష్ణ, కూన సంతోష్, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముంజ చంద్రయ్య, పెందోట రఘునాథ్, వివిధ గ్రామాల బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాల్క సుమన్ గెలుపే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ప్రచారం

**మందమర్రి టౌన్, విశాల భారతి:**తెలంగాణలో ఎటు చూసిన ఎన్నికల హడావిడితో పార్టీ కార్యకర్తల నినాదాలు, రక రకాల జెండాలు, ఇంటింటి ప్రచారాలే కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో బుధవారం మందమర్రి పట్టణ 17వ వార్డులో చెన్నూరు బీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ గెలుపే లక్ష్యంగా 17వ వార్డ్ ఇంచార్జ్ మద్దెల శంకర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, చెన్నూరు నియోజకవర్గంలో బాల్క సుమన్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డ్ అధ్యక్షులు మొగురం శ్రీనివాస్, కొమ్ము రాజయ్య, సాదుల విద్యాసాగర్, మల్లంపల్లి సాయి మల్లు, మల్లంపల్లి రవి, గసిగంటి మల్లయ్య, మహిళా అధ్యక్షురాలు చిలుముల అమృత, మహంకాళి సత్యవతి, కోదాటి శ్రీలత చిన్ని, కొండ రాధమ్మ, మోటపలుకుల శాంతమ్మ, మొగురం సుప్రజ, ఎండి. పాష, యూత్ నాయకులు బత్తుల మనోజ్, మోటపలుకుల రంజిత్, గిరి 17వ వార్డు సోషల్ మీడియా ఇన్చార్జి మోగురం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
గురువారం,
23.11. 2023
హైదరాబాద్






## స్టార్ స్పోర్ట్స్ ఇండియాకి హర్ సాస్ మే కబడ్డీ ని ప్రారంభించింది

నందమూరి బాలకృష్ణ, కిచ్చా సుదీప్ మరియు టైగర్ ష్రాఫ్ అభిమానులకు మైలురాయి సీజన్ ను అందించడానికి అతిపెద్ద 'బ్యాటిల్ ఆఫ్ బ్రెత్' ద్వారా కలిసి మీ ముందుకు వచ్చారు. భారతదేశం యొక్క అత్యంత ఎలక్ట్రిఫైయింగ్ లీగ్, ప్రో కబడ్డీ లీగ్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది, లీగ్ యొక్క అధికారిక ప్రసార సంస్థ అయిన స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ల్యాండ్‌మార్క్ సీజన్ 10 రాకను తెలియజేసేందుకు రివేటింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. 'ఇండియా కి హర్ సాస్ మే కబడ్డీ' పేరుతో ప్రచార చిత్రం, కబడ్డీ క్రీడపై యాజమాన్యం మరియు వారి స్థానిక జట్లకు అభిమానుల హృదయాలలో ఉత్సాహాన్ని ఉప్పొంగించడానికి కృషి చేస్తుంది. ఇది కబడ్డీ అభిరుచి యొక్క సాధారణ బ్యానర్ క్రింద దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఏకం చేస్తుంది. వీక్షకులు మరియు అభిమానులు డిసెంబరు 2 నుండి ప్రారంభమయ్యే భావోద్వేగంతో కూడిన ప్రదర్శనను ఆశించవచ్చు, ప్రతి రోజు రాత్రి 8 (ఐఎస్‌టి) నుండి యాక్షన్‌ప్యాక్డ్ సాయంత్రం ఉంటుంది. పికెఎల్ యొక్క 10వ సీజన్ కోసం స్టార్ స్పోర్ట్స్ ప్రచారంలో బాలీవుడ్, టాలీవుడ్ మరియు శాండల్‌వుడ్‌లకు చెందిన త్రయం తారలను మీ ముందుకు తీసుకొస్తుంది, ఇది వెండితెర గ్లామర్ యొక్క సామరస్య సమ్మేళనం మరియు భారతదేశం యొక్క ప్రతిష్టాత్మకమైన క్రీడ యొక్క పటిష్టతను సూచిస్తుంది.

టాలీవుడ్ లక్కీ ఛామ్ గా వెలిగిపోతోంది శ్రీలీల. ఎనర్జిటిక్ డ్యాన్సులు, అద్భుత పెర్ఫామెన్స్.. దీనికి తోడు తెలుగమ్మాయి కావడంతో వరుసగా అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. తక్కువ కాలంలో ఎక్కువ ఫేం సంపాదించిన భామల్లో శ్రీలీల పేరు చేరింది. శ్రీలీలకు సోషల్ మీడియాల్లోను భారీ ఫాలోయింగ్ ఉంది. ఇన్ స్టా వేదికగా నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లను షేర్ చేస్తున్న ఈ బ్యూటీ ఇప్పుడు మరో హాట్ ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఒక సింపుల్ ఫ్రాకులో ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది కెరీర్ పరంగా చూస్తే.. శ్రీలీల బ్యాక్ టు బ్యాక్ చిత్రాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. బ్లాక్ బస్టర్ భగవంత్ కేసరిలో బాలయ్య బాబుతో పాటు కీలక పాత్రలో నటించింది ఈ బ్యూటీ. గుంటూరు కారంలో మహేష్ సరసనా శ్రీలీల నటిస్తోంది. ఆదికేశవ, ఎక్‌స్ట్రార్డినరీ మ్యాన్, ఉస్తాద్ భగత్ సింగ్ తదితర చిత్రాల్లోను శ్రీలీల నటించింది. అయితే, శ్రీలీల ఇటీవల భగవంత్ కేసరి దర్శకత్వం వహించిన తెలుగు-భాష యాక్షన్ డ్రామా చిత్రం భగవంత్ కేసరిలో కనిపించింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇందులో నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో శ్రీలీల, అర్జున్ రాంపాల్ (అతని తెలుగు అరంగేట్రంలో) మరియు కాజల్ అగర్వాల్ నటించారు. సౌండ్‌ట్రాక్ మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను థమన్ ఎస్ స్వరపరిచారు. ఈ చిత్రం 2023లో అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రాలలో ఒకటిగా నిలిచింది తదుపరి వైష్ణవ్ తేజ్ సరసన నటించిన యాక్షన్ డ్రామా `ఆది కేశవ` విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకత్వం వహించారు. ఈ సినిమా నవంబర్ 24న థియేటర్లలోకి రానుందని సమాచారం. ఇది కాకుండా, ఆమె నితిన్‌తో కలిసి వక్కంతం వంశీ చిత్రం `ఎక్స్‌ట్రా ఆర్డినరీమ్యాన్`లో నటిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 8న విడుదల కానుంది. పవన్ `ఉస్తాద్ భగత్ సింగ్` లోను శ్రీలీల నటించనుంది. ఈ యాక్షన్ డ్రామా చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మించే ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ టైటిల్ క్యారెక్టర్‌గా నటించనున్నారు.



## 'తండేల్' నా కెరీర్ లో సెన్సేషనల్ మూవీ అవుతుంది



**: యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య**

తాతకు తగ్గ మనవడు.. తండ్రికి తగ్గ కొడుకు అక్కినేని నాగచైతన్య. అక్కినేని వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని, కథానాయకుడిగా తనకంటూ ఓ మార్క్ సృష్టించారు నాగచైతన్య. ప్రేమకథా చిత్రాలకు కేరాఫ్ అడ్రస్స్ అయ్యారు. యాక్షన్ సినిమాలూ చేశారు. కొత్త తరహా కథలకు ఎప్పుడూ పెద్ద పీట వేసే చైతూ.. ప్రస్తుతం వెబ్ సిరీస్ ప్రపంచంలోకి అడుగు పెట్టారు. ఆయన ప్రధాన పాత్ర పోషించిన `దూత` డిసెంబర్1 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ కానుంది. మరోవైపు చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందనున్న భారీ ప్రాజెక్ట్ టైటిల్, ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. ఈ చిత్రానికి 'తండేల్' అనే పవర్ ఫుల్ టైటిల్ ఖరారు చేశారు. గురువారం (నవంబర్23 ) నాగచైతన్య తన పుట్టిన రోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా ఆయన బర్త్ డే స్పెషల్స్ ఏమిటి? తన భవిష్యత్ ప్రాజెక్టులేమిటి? ఈ విషయాల్ని విలేకరులతో పంచుకొన్నారు. ఈ బర్త్ డే నాకు సమ్‌థింగ్ స్పెషల్. ఫ్రెండ్స్‌తో, ఫ్యామిలీతో టైమ్ స్పెండ్ చేద్దామనుకొంటున్నా. ఫ్యాన్స్‌కి కూడా సర్ప్రైజ్‌లు ఉన్నాయి. నేను చేసిన తొలి వెబ్ సిరీస్ దూత ట్రైలర్ విడుదల అవుతోంది. చందూ మొండేటి దర్శకత్వంలో రూపుదిద్దుకొంటున్న సినిమా టైటిల్ 'తండేల్' ఫస్ట్ లుక్ రిలీజ్ అయ్యింది. చాలా బాగుందండీ. ఈమధ్య వెబ్ సిరీస్‌లు విపరీతమైన క్రేజ్ తీసుకొస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వస్తోంది. అందుకే నేను కూడా చాలా రోజుల నుంచి ఓ మంచి వెబ్ సిరీస్ కోసం ఎదురుచూస్తున్నా. విక్రమ్ కుమార్ చేసిన 24 లాంటి కాన్సెప్ట్స్ నాకు చాలా ఇష్టం. అలాంటి కథ వస్తే చేద్దామనుకున్నాను. అలాంటప్పుడు విక్రమ్ కె.కుమార్ 'దూత' లాంటి యూనిక్ కాన్సెప్ట్ తో వచ్చారు. అయితే ఇది వెబ్ సిరీస్ కోసం అని చెప్పలేదు. కాన్సెప్ట్ చాలా నచ్చింది. వెబ్ సిరీస్ అయితే బాగుంటుందనిపించింది. ఎందుకంటే వెబ్ సిరీస్ లో ఎక్కువ స్పేస్ ఉంటుంది. చాలా విషయాలు డిటైల్డ్ గా చెప్పొచ్చు. సినిమా అయితే రెండున్నర గంటల్లో మొత్తం కథ చెప్పేయాలి. అందుకే వెబ్ సిరీస్ లో అయితేనే ఈ కథకు న్యాయం జరుగుతుందనిపించింది. 'దూత' డిసెంబర్ 1నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమ్ అవుతుంది. ఖచ్చితంగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది. ఓ నటుడిగా సినిమాకీ, వెబ్ సిరీస్‌కీ పెద్ద తేడా అనిపించలేదు. టెక్నికల్ పరంగా మాత్రం అదో కొత్త అనుభవం. ఓ కథని వీలైనంత వివరంగా చెప్పే అవకాశం వెబ్ సిరీస్ లో ఉంది. ఈ సిరీస్ సీజన్ 2, సీజన్ 3 ఐడియాలు విక్రమ్ దగ్గర ఉన్నాయి. సీజన్ 1 హిట్టయితే.. తప్పకుండా మరో సీజన్ తో ప్రేక్షకుల ముందుకు వస్తాం.

## మాస్ సాంగ్ చిత్రీకరణలో 'ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్'



టాలెంటెడ్ యాక్టర్ నితిన్, బ్యూటీ డాల్ శ్రీలీల హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్ 'ఎక్స్‌ట్రా - ఆర్డినరీ మ్యాన్'. రైటర్ - డైరెక్టర్ వక్కంతం వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం శంషాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో 300కి పైగా ఫారిన్ డాన్సర్స్‌తో జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో పక్కా మాస్ సాంగ్‌ను హీరో నితిన్, శ్రీలీలపై చిత్రీకరిస్తుండటం విశేషం. ఈ పాట చిత్రీకరణతో ఎంటైర్ షూటింగ్ పూర్తవుతుంది. మరో వైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు సైతం శరవేగంగా జరుగుతున్నాయి. ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 8న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి 'డేంజర్ పిల్ల...', 'బ్రష్ వేస్కో..' సాంగ్స్ విడుదలై ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్‌ను రాబట్టుకున్నాయి. అలాగే రీసెంట్‌గా విడుదలైన టీజర్ సైతం అమేజింగ్‌గా ఉందంటూ అప్రిషియేషన్స్ అందుకుంది. మూవీలో యూనిక్‌గా ఉన్న నితిన్ క్యారక్టరైజేషన్, మూవీ కాన్సెప్ట్ అందరినీ ఆకట్టుకోనుంది. నితిన్ ఈ చిత్రంలో జూనియర్ ఆర్టిస్ట్ క్యారెక్టర్‌లో కనిపించి తనదైన కామెడీ టైమింగ్‌తో ఎంటర్‌టైన్ చేయించనున్నారు.

## 'కోట బొమ్మాళి పీఎస్' పొలిటికల్ సెటైర్ కాదు

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'.



శ్రీకాంత్, వరలక్ష్మి శరత్ కుమార్ కీలకపాత్రలు పోషించారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న సినిమా విడుదలవుతున్న సందర్భంగా హీరో శ్రీకాంత్ మీడియా మిత్రులతో ముచ్చటించారు. "ఇదొక డిఫరెంట్ కాన్సెప్ట్. సిస్టమ్ లో జరిగేది మాత్రమే చూపించారు.. కానీ పొలిటికల్ గా ఎలాంటి సెటైర్ ఉండదు. దర్శకుడు తేజ ఈ సబ్జెక్టును బాగా డీల్ చేశాడు. హెడ్ కానిస్టేబుల్ రామ కృష్ణ పాత్రలో నేను నటించాను. దీనికోసం శ్రీకాకుళం స్లాంగ్ కూడా నేర్చుకున్న. నేను చేసిన సినిమాల్లో కమర్షియల్ ఎలిమెంట్స్.. సాంగ్స్ ఫైట్స్ అన్ని ఉంటాయి.. ఇందులో చక్కటి ఫ్యామిలీ డ్రామా కూడా ఉంటుంది. మిడిల్ క్లాస్ కానిస్టేబుల్ ఇంట్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంతయో అనేది ఉంటుంది. మలయాళం లో సూపర్ హిట్ అయిన నయట్టు చిత్రానికి ఇది రీమేక్ అయినా తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా చాలా మార్పులు చేశారు. ఈ మధ్య కాలంలో నేను చేసిన ఫుల్ లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ క్యారెక్టర్ ఇది. పర్ఫార్మెన్స్ కి చాలా స్కోప్ ఉన్న పాత్ర పోషించాను. ఒరిజినల్ గా పోలీస్ ఎలా ఉంటారు.. వాళ్ళ బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో.. నా పర్ఫామెన్స్ లెవెల్ కూడా అలాగే ఉంటుంది. టెక్నికల్ డిపార్ట్మెంట్ అంతా యంగ్ బ్యాచ్. చాలా స్ట్రాంగ్ గా దీన్ని రూపొందించారు. డైరెక్షన్ డిపార్ట్మెంట్, కెమెరా డిపార్ట్మెంట్, ఎడిటింగ్ సహా అందరూ.. ప్యాషన్ తో వర్క్ చేశారు. అరకు వ్యాలీ లో ఎక్కువ భాగం షూట్. నైట్ టైం అడవిలో చెప్పులు లేకుండా పరిగెత్తడం, చేజింగ్ సీన్స్ కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమా కోసం నేను కూడా ఈగరగా వెయిట్ చేస్తున్నా. ప్రొడ్యూసర్స్ బన్నీ వాసు, విద్య చాలా క్లారిటీగా దీన్ని రూపొందించారు. ప్రస్తుతం రామ్ చరణ్ తో గేమ్ చేంజర్, ఎన్టీఆర్ తో దేవర చిత్రాలతో పాటు మోహన్ లాల్, మా అబ్బాయి రోషన్ నటిస్తున్న చిత్రంలోను కీలకపాత్ర పోషిస్తున్నా" అన్నారు



## 'కెప్టెన్ మిల్లర్' నుంచి ఫస్ట్ సింగిల్

నేషనల్ అవార్డ్ విన్నర్, సూపర్ స్టార్ ధనుష్ మోస్ట్ అవైటెడ్ పీరియడ్ ఫిల్మ్ 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ధనుష్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రం. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ నేషనల్ వైడ్ గా ట్రెండ్ అయ్యింది. తాజాగా 'కెప్టెన్ మిల్లర్' ఫస్ట్ సింగిల్ కిల్లర్ కిల్లర్ పాటని విడుదల చేసిన మేకర్స్ గ్రాండ్ గా మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. స్టార్ కంపోజర్ జివి ప్రకాష్ ఈ పాట కోసం పవర్ ప్యాక్డ్ నెంబర్ ని స్కోర్ చేశారు. రాకేందుమౌళి రాసిన లిరిక్స్ పవర్ ఫుల్ గా వున్నాయి. సింగర్ హేమచంద్రతో కలసి హీరో ధనుష్ స్వయంగా ఈ పాటని హై ఎనర్జీ వోకల్స్ తో ఆలపించారు. ఈ పాటలో చూపించిన విజువల్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వున్నాయి. హీరో క్యారెక్టర్ ని వైల్డ్ అండ్ ఇంటెన్స్ గా ప్రజెంట్ చేసిన ఈ పాట ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ గా అలరించింది.

## సౌండ్ పార్టీలో తండ్రీకొడుకుల కామెడీ ఎంటర్‌టైన్ చేస్తుంది



సన్నీ

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం 1గా రూపొందిన చిత్రం `సౌండ్ పార్టీ`. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయ శంకర్ సమర్పణ లో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా సన్నీ మీడియా మిత్రులతో ఇలా మాట్లాడారు. బిగ్ బాస్ తర్వాత నేను చేసిన ప్రాజెక్టులో బెస్ట్ ప్రాజెక్టు సౌండ్ పార్టీ. ఈ సినిమా కోసం 100% ఎఫెక్ట్ పెట్టాను. తండ్రి కొడుకుల మధ్య ఉండే ఫ్రెండ్షిప్ బాండింగ్ ను ఫన్నీ వేలో చూపించాం. డబ్బులు కోసం ఫాదర్ అండ్ సన్ ఏం చేశారనేది.. ఏం చేయకూడదనేది ఇందులో చూపించాం. కంప్లీట్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ ఇది.ఇందులో బిట్ కాయిన్ కు కూడా కీలకపాత్ర ఉంటుంది. ఈ సినిమాకు దర్శకుడు సంజయ్ నన్ను రిఫర్ చేశారు. నిర్మాతలు కొత్తవారైనా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. సంజయ్ స్క్రిప్ట్ ఏదైతే రాశారో అదే తెరపై వచ్చేలా తీశాడు. సినిమాలో పెద్ద సర్ప్రైజ్ కూడా ఉంటుంది. జయశంకర్ గారు ప్రెజెంటర్ గా ఈ సినిమాకు చాలా హెల్ప్ చేశారు. హ్రితిక శ్రీనివాస్ .. ఆమని గారి మేనకోడలు అని నాకు షూటింగ్ టైంలో తెలియదు. తర్వాత తెలిసి షాక్ అయ్యాను. ఆమె చాలా డౌటు ఎర్త్. చాలా డెడికేటెడ్ గా నటించింది. హీరోయిన్ గా మంచి పేరు తెచ్చుకుంటుంది. శివన్నారాయణ గారిని చూస్తే ఎవరికైనా ఇప్పటికీ అమృతం సీరియల్ గుర్తొస్తుంది. ఆయన నేను తండ్రి కొడుకులుగా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తాం. కుబేర్ కుమార్ గా ఆయన నటన ఆకట్టుకుంటుంది. చిన్న చిన్న పంచులతో నేచురల్ కామెడీ బాగా పండింది. యూఎస్ లో ప్రీమియర్ వేస్తే వందకు వంద మార్కులు వేశారు. సినిమా చూసిన ఎవరు డిసప్పాయింట్ అవ్వరు. కామెడీ జానర్ అంటే నాకు చాలా ఇష్టం. ఇంతకుముందు కొన్ని కామెడీ సినిమాలు చేసినా అవి వర్కౌట్ అవ్వలేదు. ఎక్కడ పోగొట్టుకుంది అక్కడే రా బట్టుకోవాలనే ఫార్ములాతో తిరిగి ఈ సినిమాతో హిట్ కొట్టాలనుకుంటున్న.ఎన్నికల సమయంలో వాస్తున్న మా సౌండ్ పార్టీకి అన్ని పార్టీల మద్దతు ఉంటుంది. ప్రస్తుతానికి ఏ సినిమా చేయడం లేదు. ఈ సినిమా పూర్తయ్యాకే వేరొకటి మొదలుపెడదాం అనుకుంటున్నా. ఎక్స్పరిమెంటల్ క్యారెక్టర్ చేసి ప్రేక్షకులకు మరింత దగ్గర అవ్వాలనుకుంటున్నా". అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.